# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 23-4-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:198 పేజీలు:6 వెల: రూ.1/-


**నమ్మలేని నిజాలు**

వరద గాయం
అందని రొక్కం మలాం
రైతు గల్లంతు.

ఓడల భయం
ఇరాన్ దోమల దాడి
దాదుల జ్వరం.

ఒజ్జకు బాధ
బడిపిల్లల గుద్దు
పేద పిల్లలు.

నలుపు మాయ
నీడల పద్మవ్యూహం
వెలుగు చక్రం.

మాయా తెరలు
అతేంద్రియ విద్యలు
అదొక ఊబి.



\- రేడియమ్
సెల్: 9291527757

**శ్రీనిజం**

చర్చలు విఫలమయ్యాయి
సమ్మె సైరన్ మోగింది !
అప్పటిదాకా ఇంతే
ఆర్టీసి బస్సాగింది !
రద్ది మార్గాల్లో వస్తే
అద్దె బస్సే దిక్కు !
రాక పోతే దేవునికి
చేతులెత్తి మొక్కు !



\- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

# మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్ రావు కన్నుమూత



గుంటూరు ఏప్రిల్ 22: మాజీ సీఎం (ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్) నాదెండ్ల భాస్కర్ రావు (90) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భాస్కర్ రావు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. 1935 జూన్ 23న గుంటూరులో జన్మించిన నాదెండ్ల భాస్కర్ రావు 1978లో విజయవాడ ఈస్ట్ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1978 నుంచి 1989 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు.

1986 ఆగస్ట్ 16 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. నాదెండ్ల భాస్కర్ రావు మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సంతాపం తెలియజేశారు. నాదెండ్ల భాస్కర్ రావు కుమారుడు నాదెండ్ల మనోహర్ ప్రస్తుతం జనసేన పార్టీ తరపున ఏపీ మంత్రిగా సేవలందిస్తున్నారని తెలిసిందే.

# నాదెండ్ల భాస్కరరావు మృతిపై చంద్రబాబు, పవన్, లోకేశ్ సంతాపం

అమరావతి, ఏప్రిల్ 22: మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. నాదెండ్ల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భవవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. భాస్కరరావు తనయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు సీఎం. భాస్కరరావు కుటుంబసభ్యులకు సీఎం, మంత్రి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నాదెండ్ల భాస్కర రావు మృతిపై సంతాపం తెలిపారు.

**భాస్కరరావు ఆత్మకు శాంతి చేకూరాలి: డిప్యూటీ సీఎం**

'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు తుది శ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నా. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ ఆవేదన చెందారు. నాదెండ్ల భాస్కరరావు 70వ దశకం నుంచి ప్రజా జీవితంలో ఉన్నారన్నారు. న్యాయవాదిగా, రాజకీయవేత్తగా ఆయనకున్న పరిజ్ఞానం ఎంతో విలువైనదని చెప్పుకొచ్చారు. విజయవాడ ఈస్ట్, వేమూరు నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా, ఖమ్మం నుంచి ఎంపీగా గెలిచి సేవలందించారని గుర్తుచేశారు. 'నాదెండ్ల భాస్కర రావు కుమారుడు, నా సహచర మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్.. పితృ వియోగం బాధ నుంచి త్వరగా కోలుకోవాలి' అని కాంక్షించారు. మనోహర్‌కు, ఇతర కుటుంబ సభ్యులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.






**చురక**

రాబందులే మహిళలపై
రాజకీయ నేతలు
అంటూ చెప్పె ఒక ఎంపీ
అనుభవాల గాథలు
పైకి చూడ మేడిపండు
పొట్టలోనా పురుగులు
అవునో కాదో కనీ పెట్టే
ఆరోపణ పరుగులు



\-వేల్పుల నారాయణ
9440433475

**రాధశ్రీ రాగాలు**

భద్రాద్రి రామన్న
భక్తు లందరి కన్న
గోపన్న కడుమిన్న
అనును రాధశ్రీ !!
గర్వించు కుందేలు
శ్రమియించు తాబేలు
చేతిలో బెంబేలు
అనును రాధశ్రీ !!



\-రాధశ్రీ
సెల్:9494481210

# పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ హైకోర్టు స్టే!




హైదరాబాద్, ఏప్రిల్ 22: కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ నిమిత్తం ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అంశంలో తెలంగాణ హైకోర్టు నేడు కీలక తీర్పు వెలువరించింది. ఈ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా అప్పటి ప్రభుత్వ పెద్దలు మరియు సంబంధిత అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. విచారణ ప్రక్రియలో సహజ న్యాయ సూత్రాలను విస్మరించారని, నిబంధనలకు విరుద్ధంగా విచారణ సాగిందని కోర్టు అభిప్రాయపడింది.

ముఖ్యంగా విచారణ కమిషన్ల చట్టంలోని సెక్షన్ 8బి, 8సి ప్రకారం బాధ్యులకు నోటీసులు ఇచ్చి వారి వివరణ తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియను సరిగ్గా అనుసరించలేదని పిటిషనర్లు చేసిన వాదనతో న్యాయస్థానం ఏకీభవించింది. తెలంగాణ సమాచారం

కాళేశ్వరం బ్యారేజీల వైఫల్యాలపై ప్రస్తుత ప్రభుత్వం నియమించిన ఈ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు, ఈ స్టే విధిస్తూ నిర్ణయం తీసుకు ంది. ఈ తీర్పుతో నివేదిక ఆధారంగా క్రిమినల్ చర్యలు లేదా తదుపరి విచారణలు చేపట్టాలనుకున్న ప్రభుత్వ ప్రయత్నాలకు బ్రేక్ పడింది. హైకోర్టు ఇచ్చిన ఈ ఆదేశాలపై ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తుందా లేదా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# కాళేశ్వరం కేసులో హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, ఏప్రిల్ 22:కాళేశ్వరం ప్రాజెక్టులో తెలంగాణ హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు సరైందని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. సీబీఐకి ఘోష్ కమిషన్ పంపిన రిపోర్టుల్లో ఎవరి పేర్లను మెన్షన్ చేయలేదని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ ఈరోజు (బుధవారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, హైకోర్ట్ తీర్పుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6ను కొట్టివే యాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారని... కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుపట్టలేదని స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని తెలిపారు. కమిషన్ ఫైండింగ్స్‌ను కూడా హైకోర్టు తప్పుపట్టలేదని చెప్పుకొచ్చారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం 1952లోని సెక్షన్ 3 ప్రకారం జీవో ఎంఎస్ నంబర్ -6 ద్వారా ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ రాజ్యాంగబద్ధమేనని న్యాయ స్థానం స్పష్టం చేసిందని పేర్కొన్నారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు..**

కమిషన్ ఏర్పాటు అధికార పరిధిని మించింది కాదని.. అసమంజసం కాదని, అక్రమం కాదని కూడా న్యాయస్థానం స్పష్టం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపిందని చెప్పారు. పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసు ఇవ్వలేదనే టెక్నికల్ అంశాన్ని తప్పుపట్టిందన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదిక ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవద్దని పిటిషనర్లకు రిలీఫ్ ఇచ్చిందని చెప్పారు. ఇప్పటికే తమ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ చేపట్టాలని నిర్ణయించిందని అన్నారు. సీబీఐకు లేఖ రాశామని ప్రస్తావించారు. ఈ రోజు వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదని.. న్యాయస్థానం ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ముమ్మాటికీ నిజమన్నారు. ప్రాజెక్టుకు ఎంచుకున్న సైట్ నుంచి డిజైన్ల నుంచి నిర్మాణాలు, నిర్వహణ అన్నిచోట్ల అవకతవకలు జరిగాయని.. అన్నీ లోపాలే ఉన్నాయని.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారికి నోటీసులు ఇవ్వలేదనే కారణంగా, వాళ్లపై కమిషన్ చేసిన రిమార్క్స్ మాత్రమే ఇన్ ఆపరేటివ్‌గా ఉంటాయని హైకోర్టు తెలిపిందని అన్నారు. ఇది పూర్తిగా ప్రొసిజరల్, టెక్నికల్ అంశమని చెప్పుకొచ్చారు.

**కాళేశ్వరం ప్రజల కళ్లముందే కుంగిపోయింది..**

కాళేశ్వరం ప్రజల కళ్లముందే కుంగిపోయిందని.. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆ బ్యారేజీ దగ్గరికు వెళ్తే ఎవరికైనా కుంగిన తీరు కనపడుతుందన్నారు. లక్ష కోట్లతో కట్టిన బ్యారేజీ మూడేళ్లకే కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్టు వాళ్ల హయంలోనే కుంగిపోయిందని అన్నారు. అందుకు కారణాలేమిటో తేల్చాల్చిన బాధ్యత.. తమ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా బ్యారేజీల కుంగుబాటుకు దారి తీసిన కారణాలు, డిజైన్ల, నిర్మాణం, నిర్వహణ లోపాలపై తమ ప్రాథమిక నివేదికను బీఆర్ఎస్ హయాంలోనే సమర్పించిందని అన్నారు. బ్యారేజీలకు ఎంచుకున్న ప్రాజెక్టు సైట్ నుంచి డిజైన్లు, నిర్మాణంలో జరిగిన లోపాలన్నింటినీ తమ ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ కమిషన్ బయటపెట్టిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన రిటైర్డ్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా ఇంజనీర్లను, ఐఏఎస్‌లను, అప్పటి పరిపాలనా బాధ్యులను విచారించి నివేదికను వెల్లడించిందని తెలిపారు. బాధ్యులెవరు, దోషులెవరు.. ఎక్కడెక్కడ తప్పులు జరిగాయో తేలుస్తామని చెప్పారు. ఏమేం లోపాలున్నాయో.. ఎన్డీఎస్ఏతో పాటు విజిలెన్స్, పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలపై ఆగస్టులోనే తమ ప్రభుత్వం అసెంబ్లీలో చర్చకు పెట్టిందని ప్రస్తావించారు.

**సీబీఐ విచారణకు ఇబ్బంది లేదు..**

విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికల ఆధారంగా దర్యాప్తు జరపాలని సీబీఐ విచారణకు ప్రభుత్వం లేఖ రాసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన తమ ప్రభుత్వం ఈ దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ జీవోతో పాటు నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు.



హైకోర్టు తీర్పుతో సీబీఐ విచారణకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. తీర్పు కాపీ వచ్చాక ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. రెండేళ్లుగా ఆ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు అందలేదని చెప్పుకొచ్చారు. ప్రతి ఏడాది ఈ ప్రాజెక్టు పేరిట ప్రభుత్వం రూ. 15 వేల కోట్ల నుంచి రూ. 20 వేల కోట్ల వరకు అప్పులు, వడ్డీలు భరిస్తుందని అన్నారు. కేవలం రెండు ఫిల్లర్లు కాదని.. మొత్తం పౌండేషన్.. మొత్తం మూడు బ్యారేజీల పునాదులు అనుమానాస్పదంగా ఉన్నాయని.. ఇప్పటికే దేశంలో పేరొందిన సంస్థల నిపుణులందరూ అభిప్రాయపడ్డారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా మానవ తప్పిదమని చెప్పుకొచ్చారు. దేశంలోనే ఇది అతి పెద్ద విధ్వంసమన్నారు. అమూల్యమైన ప్రజాధనం వృథా అయిందని.. దీనికి బాధ్యులెవరో ప్రజల ముందు నిలబెట్టాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఉగ్రవాదానికి భారత్ తలవంచదు: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: పెహల్గామ్ ఉగ్రవాద దాడి ఘటన జరిగి ఏడాది అవుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇవాళ స్పందించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానికి భారత్ తలవంచబోదన్నారు. తమ కార్యకలాపాలతో ఉగ్రవాదులు సక్సెస్ సాధించబోరన్నారు. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ.. జమ్మూకశ్మీర్‌లోని పెహల్గామ్‌లో సుమారు 26 మంది అమాయక పర్యాటకులను బలి తీసుకున్న విషయం తెలిసిందే. పెహల్గాం ఉగ్రవాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులను స్మరిస్తున్నానని, గత ఏడాది ఇదే రోజున ఆ ఘటన జరిగిందని, వాళ్లను ఎప్పటికీ మరిచిపోలేమని ప్రధాని అన్నారు.



తన ఎక్స్‌లో ఆయన రియాక్ట్ అయ్యారు. ఉగ్రవాద బాధిత కుటుంబాల పట్ల సానుభూతి ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఓ దేశంగా కష్ట సమయంలో కలిసికట్టుగా ఉంటామని, భారత్ ఎటువంటి ఉగ్ర బెదిరింపులకు లొంగదని, ఉగ్రవాదుల కపట వేసాలు ఎన్నటికీ నిలవలేవన్నారు. పెహల్గామ్ ఉగ్రవాద దాడి ఘటన తర్వాత.. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌పై భారత్ సైనికచర్య చేపట్టింది. పాక్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె.. హైదరాబాద్ మెట్రో కీలక నిర్ణయం..

హైదరాబాద్, ఏప్రిల్ 22:టీజీఎస్ ఆర్టీసీ కార్మికుల సమ్మెతో హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మెట్రో రైళ్ల సంఖ్య, ఫ్రీక్వెన్సీ పెంచాలని నిర్ణయించారు. ఆర్టీసీ సమ్మె ముగిసేవరకూ 56 మెట్రో రైళ్లను నడపనున్నట్లు అధికారులు వెల్లడించారు. మియాపూర్- ఎల్.బి.నగర్ కారిడార్‌లో 4 నిమిషాల 20 సెకన్ల విరామంతో, అలాగే నాగోల్- రాయదుర్గం కారిడార్‌లో 3 నిమిషాల 40 సెకన్ల విరామంతో రోజంతా గరిష్ఠంగా 56 రైళ్లను నడవనున్నట్లు తెలిపారు. చివరి మెట్రో రైలు సర్వీస్ రాత్రి 11 గంటల తర్వాత కూడా పొడిగించేలా చర్యలు చేపట్టినట్లు మెట్రో అధికారులు పేర్కొన్నారు.

కాగా, ఇవాళ్టి నుంచి తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే బస్సులను డిపోలకు పరిమితం చేశారు. రహదారులపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి బస్సులన్నీ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరంలో దాదాపు రోజుకు 25 లక్షల మంది ప్రజా రవాణా ను వినియోగిస్తున్నారు. అయితే, కార్మికుల సమ్మెతో నగరవాసులు మెట్రో రైళ్లపై ఆధారపడాల్సి వచ్చింది. ఉదయం నుంచి రైళ్లన్నీ కిక్కిరిసి పోతున్నాయి. నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు తండోపతండాలుగా మెట్రోస్టేషన్లకు తరలివస్తున్నారు. పెరిగిన ప్రయాణికుల రద్దీ దృష్ట్యా 56 మెట్రో రైళ్లను నడపాలని అధికారులు నిర్ణయించారు.

# భారత్‌ను ప్రమాదంలో పడెయ్యాలని చూస్తే.. పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ సింగ్ వార్నింగ్..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:భారత్‌ను ప్రమాదంలో పడెయ్యాలని చూస్తే ప్రతిస్పందన ఎలా ఉంటుందో చూస్తారంటూ పొరుగు దేశం పాకిస్థాన్‌కు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడి జరిగి నేటితో ఏడాది పూర్తయింది. ఈ నేపథ్యంలో జర్మనీలో ఏర్పాటు చేసిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు

'ఇప్పటివరకు భారత్ ఎవరిపై అయినా మొదటి సారి కావాలని దాడి చేయలేదు. పొరుగు దేశాలు భారత్‌ను ప్రమాదంలో పడెయ్యాలని చూస్తే.. 'డాట్.. డాట్.. డాట్..' తీవ్ర స్థాయిలో ఉంటుంది. పొరుగు దేశాలన్నీ భారత్‌తో సఖ్యంగానే ఉన్నాయి. సమస్యలను సృష్టించాలని ప్రయత్నించేది ఆ ఒక్కటి మాత్రమే' అని పాక్ పేరును ప్రస్తావించకుండా రాజ్‌నాథ్ విమర్శలు గుప్పించారు



ప్రస్తుతం భారత సైనిక వ్యవస్థ ఇంతకు ముందు కంటే చాలా దృఢంగా ఉందని, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఏం జరిగిందో తెలిసే ఉంటుంది కదా అని రాజ్‌నాథ్ అన్నారు.

# తిరుమలలో భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు : టీటీడీ ఈవో

తిరుపతి, ఏప్రిల్ 22: శ్రీవారి దర్శనార్థం తిరుమల, తిరుపతికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన వసతి సదుపాయాలు కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర అధికారులను ఆదేశించారు.

తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిరోజూ వేలాదిగా వచ్చే భక్తులకు ప్రస్తుత వసతి సదుపాయాలు సరిపోవడం లేదని, వాటిని విస్తరించేందుకు సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు.

# హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదు: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: కాళేశ్వరంపై తెలంగాణ హైకోర్టు క్లీన్ చిట్ ఇవ్వలేదని.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పలువురికి నోటీసులు ఇవ్వలేదని మాత్రమే హైకోర్టు చెప్పిందని వివరించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుబట్టలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ కమిషన్ విచారణ చేసి ఇచ్చిన నివేదికను కూడా హైకోర్టు తప్పుపట్టలేదన్నారు.

లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్ట్ కూలిపోయిందని.. లక్ష కోట్లు వృథా చేశారని టీపీసీసీ చీఫ్ మండిపడ్డారు. కమిషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదన్నారు. హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేశాక భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని, ఏటీఎంలా మారిందని అమిత్ షా, నడ్డా చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదా కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.

హైకోర్టు చెప్పిన కొన్ని అంశాలను చూసి సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ మండిపడ్డారు. పీసీ గోష్ రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ఎన్డీఎస్ఏ కూడా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. కాళేశ్వరంలో నిర్మాణ లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. హైకోర్టు ఎక్కడా కూడా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడలేదని చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిందన్నారు. ఆలస్యమైనా దోషులు జైలుకు వెళ్లక తప్పదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.




నేటినిజం
# సాహితీ కెరటాలు
website: www.netinijam.com
2 హైదరాబాద్ ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 గురువారం 23-4-2026

### రంగుల మాటలు

కళ్లులేవు కానీ చిత్రాలు గీస్తాడు
బొమ్మల్లో రవివర్మ, బాపుల నేర్పు
రంగులన్నీ అతనితో మాట్లాడుతాయి
కుంచె అంచుల్లో అతని శ్వాస
చిత్రకళకు చిరునామాగా నిలుస్తూ..



-డా. కె.జి. వేణు
98480 70084

### సప్తపదులు (ప్రక్రియా సృజనకర్త: సుధామ)

స్థితి
దుస్థితి
కురిసిన వర్షాలకు కుంగిపోతున్న రైతన్న పరిస్థితి..
-పద్మావతి పి. హైదరాబాద్

కనరు
వినరు
ఎవరికైనా మంచి చేద్దామనే ఆలోచనే చేకూరదు.
-కాకర్ల, చెంచలరావు, ఒంగోలు.

సఫలం
విఫలం
కొంతమంది తప్పక చూస్తారు పత్రికల్లో వారఫలం
-బెస్సూరి వనజాక్షి, హైదరాబాద్

పుస్తక సమీక్షలు

# సరళత్వంతో వెలువడిన కవితా మంజరి!



-దాస్యం సేనాధిపతి
సెల్:9440525544

విద్యాలయంలో విశిష్ట స్థానాన్ని అందుకోవాలన్న ఆకాంక్షతో.. ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బిటవరం శ్రీమన్నారాయణ గారు "కవితా మంజరి" పేరుతో ఓ కవితా సంపుటిని వెలువరించారు. నా ఊరు సరస్వతమ్మ నిలయం.. నా బడి స్వర్గలోక పుణ్యధామం..నాకది అక్షర భిక్ష పుణ్యక్షేత్రం... అంటూ 'పరమ పూజ్యం' కవిత ద్వారా పాఠశాలపై తమకు ఉన్న మక్కువను తెలియజెప్పారు. పవిత్రమైన పాఠశాల ప్రాంగణం అపవిత్రం చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ.. కవి బిటవరం శ్రీమన్నారాయణ గారు గురుస్థానం పరమ పూజ్యం అని తేల్చి చెప్పారు.

సరళత్వానికి పెద్దపీట వేస్తూ... కవి బిటవరం గారు ప్రకటించిన భావాలు ఈ పుస్తకంలో బాగున్నప్పటికీ.. అవి కవిత్వ రూపంలో అభివ్యక్తీకరిస్తే మరీ బాగుండేదనీ.. చాలా కవితలు.. కవితల్లా కాకుండా మినీ వ్యాసాలుగా రూపుదిద్దబడకుండా జాగ్రత్త పడితే బాగుండేదని పాఠకులకు పైకి అనిపించినప్పటికీ.. ముమ్ముందు ఆయన కవిత్వ సృజనలో మరిన్ని మెలకువలు తెలుసుకుని తమ కలానికి పదును పెట్టుకుంటారన్న విశ్వాసముంది.

**జగమంత కుటుంబం ఇక అందరిది,**
**అది సొంతం కానిది తుదకు కొందరికి**
**ఆశయ సాధన జీవితంలో కలివిడికి**
**అవధులుండవు ఆనందపు జావళికి..**

అంటూ **"ఆనందం ఆపినా ఆగదు'** కవితను రాశారు.

అవలక్షణాల దొంతర ఆనం దరాహిత్యంలో.. సొంతం చేసు కోవద్దు బాధలను జీవితంలో అంటూ హితవు పలికారు.

ఆనందలోకం పంచుకో సుగుణాలను ఎగబాకి

ఆనందం ఆపినా ఆగదు.. నీ గుండెను తాకి.. అంటూ ముగించారు. అయితే.. కవి బిటవరం గారు తాముఎంపిక చేసుకున్న కవితా వస్తువును అనుగుణంగా అభివ్యక్తిలో చేసే ఆలోచనలు ఔచిత్యవంతంగా ఉండాలి. అలాగే పదబంధ ప్రయోగం సైతం ఎంపిక చేసుకున్న కవితా వస్తువును సమన్వయ పరిచే విధంగా ఉండాలన్న సంగతి తెలుసుకోవాల్సి ఉంది. అయినా.. ఆయన ఆలోచనా ధారను అభినందించి తీరుతాం.

**'ఇంట ఉగాది"** కవిత ఓ మోస్తరుగా తీర్చిదిద్దబడింది. అయితే పదబంధ ప్రయోగంలో మరింత సంయమనం- సమన్వయం, ఔచిత్యం అవసరమన్న సంగతిని పాఠకులు ఇట్టే పసిగడతారు.

మా ఇంట ఉగాది పర్వం పరవల్లు తొక్కింది..

సూర్యోదయం ముందే నన్ను 'నడుం' తట్టిందన్నారు. 'నడుం' తట్టడం కాకుండా 'వెన్ను' తట్టిందని అంటే కాస్త బాగుండేదేమోనని పాఠకులు భావించే అవకాశం ఉంది. అభివ్యక్తిలో కవి బిటవరం సంక్లిష్టతకు తావివ్వకుండా తన మనోఫలకంపై నాట్యం చేసే భావాలను తమదైన రీతిలో సరళంగా సూటిగా అభివ్యక్తీకరించారు.

**'ప్రేమకు నిర్వచనం'** కవితలో ప్రేమకు రూపం నీ ఇష్టంతో వికసించిందని నీ కుసుమ సుందర వదనం.. ప్రేమ నీ జీవితంలో ఎనలేని కీర్తిని ప్రసాదించు అమృత అమరత్వమని వ్యాఖ్యానించారు.

నీ హృదయంలో ఉప్పొంగు నీ ప్రేమ సాక్షిగా బతికించుకో ప్రేమలను అంటూ హితవు పలికారు. ప్రేమానురాగ అనుబంధాలే అందరి జీవితంలో నింపును సౌరభం అని కొనసాగించారు. సౌరభంకు ముందు మరో పదం.. ప్రేమ.. లేదా.. ఆప్యాయత.. వంటివి ప్రయోగిస్తే మరీ బాగుండేది. సంపూర్ణత సంతరించుకునేది సమాజంలోని తీరు తెన్నులను ఎత్తి చూపుతూ.. **"చిరునవ్వులకు చిరునామా"** కవితను తీర్చి దిద్దారు.




**ప్రతులకు:**
బిటవరం
శ్రీమన్నారాయణ
సెల్:9553778800



నవ సమాజపు ముసుగులో స్వార్థ చింతన సంకెళ్లలో బంధించబడకు... సమాజపు మార్పుకై మానవత్వంతో అడుగువేయుమంటూ "నవ సమాజం" కవితను రాశారు.

**'స్వర్గం సదాచార సమర్పణంలో ఉంది"** కవితలో కవి బిటవరం గారు నాలుగు మంచి మాటలకు చోటు కల్పించారు. అనారోగ్యం ఎక్కడో లేదు.. మన దురాలోచనలో ఉందని.. అశ్లీలం ఎక్కడో లేదు మస్తిష్కంలోని మసకలోనే ఉందని తేల్చి చెప్పారు. ఈ కవిత లోనూ... కవి ఎన్నుకున్న విస్తువును కవితగా విశ్లేషించే క్రమంలో ఓ వరస పద్ధతిని పాటిస్తే మరీ బాగుండేది. కాల మెప్పుడూ మారదు.. మారుతుంది మనుషులేనని తేల్చి చెబుతూ **'స్వయం కృతాపరాధం"** కవితను రూపుదిద్దారు. ఈ కవిత లోనూ మిశ్రమ భావాలను ప్రకటించారు. అంత్య ప్రాసలతో **"మూఢత్వం ముగిసేనా?"** కవితను రాశారు. అయితే మూఢత్వం ముసుగులను మరింత ప్రభావవంతంగా ప్రకటిస్తే బాగుండేదనిపిస్తుంది.

**"ఇది సుస్పష్టం"** కవితలో బంధాలను బలపరిస్తే చేరువవుతుంది. ఆనందం.. బాధ్యతలను విస్మరిస్తే పుడుతుండట అనర్థం... ఐకమత్యంలో సుఖ శాంతికిక పునరావృతం అంటూ కొనసాగించారు.

**"కవి కంటి కలలు"** కవితలో... కవి కంటి కలలు ఈ జగతికి శుభోదయమనీ.. కవి వ్యథ ఈ జాతికి జ్ఞానోదయమని వివరించారు.

**మనసు పులకరించాలి శోభిత సమాహారమై**
**హృదయం అలరించాలి ఆశల అనుపాతమై**

అంటూ **"మానవత్వం ప్రజ్వలించాలి"** కవితను రాశారు.

ప్రజాకవి కాళోజీ హృదయాన్ని ఆవిష్కరిస్తూ రాసిన కవితలో.. సమాజ సంక్షేమం నా గొడవ అంటూ గళమెత్తిన మన కాళోజీ అంటూ కాళోజీ పట్ల కవి బిటవరం తమ గౌరవాన్ని చాటుకున్నారు. **'గమ్యం'** అంత్య ప్రాసలతో.. లయబద్ధంగా హృద్యంగా చదువుకోవడానికి వీలుగా రాసే ప్రయత్నం చేశారు- అయితే దీన్ని కవితలా రాస్తే.. బాగుండేది.. నినాదాలుగా.. హితోక్తులుగా రూపుదిద్దుకోకుండా జాగ్రత్త పడితే బాగుండేది.. ఇలా ఇందులోని కవితలు చాలా వరకు మినీ వ్యాసాలుగా కొలువుదీరాయి. కవిత్వాన్ని... కవిత్వంలా రాసే దిశలో ఇకనైనా కవి బిటవరం అడుగులు వేస్తే మంచిది..వస్తు ఎంపికలో చూపిన చొరవ... ఆ వస్తువు వెలుగులో ఓ క్రమ పద్ధతిలో కంటెంట్‌ను కవితాత్మకంగా మలచడంలో శ్రద్ధ చూపాల్సి ఉంది. కవిత్వానికి గుప్తత/క్లుప్తత ఆభరణాలన్న సంగతిని గుర్తిస్తారన్న విశ్వాసం ఉంది. అధ్యయనం ద్వారా కవిత్వ సృజనలో మరిన్ని మెలకువలు తెలుసుకుని.. తమ కలానికి పదును పెట్టుకుంటారని ఆశిద్దాం..

○

# చైతన్యపథం -స్ఫూర్తిప్రదం

## డా॥పాలకుర్తి మధుసూదనరావు: 'నేను-నా ఆకాశదర్శన్'



- విహారి
98480 25600

కాల్పనిక ప్రక్రియలైన కథ, నవల, నాటకం వంటివి రాయటం వేరు, స్వీయానుభవాలతో గతాన్ని రాయటంవేరు. మొదటిదానిలో పాత్ర ప్రమేయంతో కల్పనకూ, రచయిత సృజనశక్తికీ అవకాశం ఉంటుంది. రెండవదానిలో ఆ వెసులుబాటు లేదు. జ్ఞాపకాలలో 'వాస్తవం' మాత్రమే రావాలి. సత్యదూరమైనవి కల్పించకూడదు. దీనికి రచయిత చిత్తశుద్ధి, నిజాయితీ, 'వాక్య' పరిపాలన ముఖ్యం.

ఈ గుణవిశేషాల్ని ప్రతిఫలింపజేస్తూ వెలువడింది.- 'నేను - నా ఆకాశదర్శన్' పేరుతో - డా॥పాలకుర్తి మధుసూదనరావుగారి స్వీయకథ. ఈ గ్రంథంలో వారి వ్యక్తిత్వం, పాలనాదక్షత, సాహిత్య సాంస్కృతిక సేవారంగాల్లో వారు సాధించిన విజయాలు స్ఫూర్తిదాయకంగా వెలుగునిచ్చాయి.

ఈ 'అనుభవాల అక్షరమాలిక' సహజంగానే పాలకుర్తివారి జననం, విద్యాభ్యాసంతో మొదలైంది. అసలు వీరి అమ్మ తరఫున ఇంటిపేరు నెల్లుట్ల. పోతన నెల్లుట్ల వంశీకుడు. తండ్రి తరఫున ఇంటిపేరు పాలకుర్తి. పాల్కురికి సోమనాథుడు ఈ పాలకుర్తి వంశీకుడు. అంటే అటు మాతృమూర్తి ఇటు పితృదేవులు ఇరువరూ నిండు సాహితీవారసత్వ సంజనితులన్నమాట. ఇక వీరికి ఆ సౌరభం అందటంలో వింతేముంది?! పాలకుర్తి వారిది -నల్లగొండ, వరంగల్ జిల్లాల గ్రామ సరిహద్దు గ్రామం - తాటిపాముల. ఒకటినుండి మూడవతరగతి వరకూ వీరి చదువు అమ్మమ్మగారి ఊరు ఏడునూతుల గ్రామంలో జరిగింది. నాలుగు, ఐదు తరగతులు తాటిపాములలో, ఆరునుండి పదకొండు వరకూ -తిరుమలగిరిలో సాగింది. ఈ గ్రామం వీరి ఊరికి నాలుగు మైళ్ళు. ఉదయం, సాయంత్రం నడక. ఆ నడకలో ప్రకృతి వైవిధ్యాన్నీ,నైసర్గిక సౌభాగ్యాన్నీ తనవితీరా అనుభవించారు ఈ విద్యార్థి!

కాలేజీచదువు వరంగల్‌లో. 'వరంగల్ ఆర్ట్స్ కాలేజి' చదువు జీవితంలో నిలబడడం ఎలాగో నేర్పింది' అనీ, 'జీవితసత్యాలను ఎన్నిటినో నేర్పింది' అనీ చెప్పుకున్నారు. అలా వ్యకిత్త్వ వికసనక్రమాన్నీ, సమర్థులైన అధ్యాపకుల బోధననీ, శిక్షణనీ, నాటి విద్యారంగ చిత్రాన్నీ ఆవిష్కరించారు.

1969లో తొలి తెలంగాణ ఉద్యమం వలన ఒక ఏడాది చదువుకు అంతరాయం. వివిధరంగాలపై చారిత్రకంగా, సామాజికంగా ఆ ఉద్యమప్రభావం వివరాలన్నీ ఉత్కంఠభరితంగా ఈస్వీయకథ కెక్కాయి.

ఉస్మానియాలో ఎమ్మే తెలుగులో చేరేరు. అక్కడి ఆచార్యులు దివాకర్లవారు, రామరాజుగారు, సినారెగారు- వారి బోధనల ప్రత్యేకత, ఆదరం, శిష్యవాత్సల్యం అనుభవాల్ని ఎంతో గాఢానుభూతితో ఉల్లేఖించారు రచయిత. ఆ వివరాలన్నీ చదువుతుంటే 'ఆకాలం వేరు, ఆ మనుషులూ వేరు' అనిపిస్తుంది! ఎమ్మే మొదటి సంవత్సరం చదువులోనే - ఆంధ్రభూమి దినపత్రికలో - సబ్‌ఎడిటర్‌గా ఉద్యోగించారు. ఇటు ఉద్యోగం, అటు చదువు, మధ్య మధ్య ఆకాశవాణి కార్యక్రమాలు.

1974లో ఎం.ఏ. తెలుగులో....

'ఉస్మానియా యూనివర్శిటీ నుండి ఫస్ట్‌క్లాస్‌తో సెంకడ్‌ర్యాంక్ తెచ్చుకున్నాను. నా కష్టానికి, నా శ్రమకు తగిన ప్రతిఫలం. యూనివర్శిటీ పరీక్షల్లో ఫస్ట్‌క్లాస్ తెచ్చుకున్న అభ్యర్థుల్లో ఒకటి. రెండు ర్యాంకులు తీస్తారు. నాకు రెండవ ర్యాంకు వచ్చింది.




**ప్రతులకు:**డా॥పాలకుర్తి మధుసూదరావు
సెల్: 96188 81420

ఇట్లా ర్యాంకులు తెచ్చుకున్నవారికి యూనివర్శిటీ ప్రత్యేక గుర్తింపు సర్టిఫికెట్లను ఇస్తుంది.

ఆ తరువాత నా గమ్యాన్ని నిర్దేశించుకోవడానికి ఈ ర్యాంకు నాకు ఎంతగానో ఉపయోగ పడింది. ఆంధ్రభూమిలో జర్నలిజం అనుభవం, ఆకాశవాణిలో ఎలక్ట్రానిక్ మీడియా అనుభవం, ఎం.ఏ. చదువు, ఇవన్నీ ఏకకాలంలో కొనసాగించడం సాధ్యమా?అంటే - నాకు సాధ్యమైంది.నా పట్టుదల, నా ఏకాగ్రతా, నాకు ఎం.ఏ. చదివే రోజుల్లోనే నాకు తారసపడ్డాయి. నామీద, నా ప్రతిభమీద,నా వ్యక్తిత్వం మీద, భరోసా యిచ్చిన అమృతమయమైన కాలం అది...'

ఇదీ ఒక జ్ఞప్తి!

కొమఱ్ఱాజు వారిపై పరిశోధన. పిహెచ్‌డిలో అడ్మిషన్ దొరికింది. అప్పుడే వికారాబాద్‌లో అధ్యాపకుడిగా చేరటం. ఆ కాలేజీ, సహ అధ్యాపకులు, విద్యార్థులు, వాతావరణం విశేషాలు ఎంతో ఉత్సాహంగా చదివిస్తాయి.

ఆకాశవాణిలో ఎనౌన్సర్ ఉద్యోగం జీవితంలో అసలైన మలుపు. 'తెలుగు హాల్' విశేషాలు. ఎందరో మహనీయుల పరిచయం, ఎన్నెన్నో ఉద్వేగభరితమైన అనుభవాలు, యువవాణి కార్యక్రమాలు, 1977ఎన్నికల్లో ప్రధాని ప్రసంగాల్ని ప్రసారం చేయటం, అద్భుతమైన కళాకారుడు మిద్దెరాములు పరిచయం, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఉద్యోగంలో పదోన్నతి.

అక్కణ్ణుంచీ కార్యక్రమ నిర్వహణలో తనదైన ముద్ర, సృజనాత్మకత, ప్రయోగాత్మకత వెలువరించటం, దార్శనకతకి రూపాన్ని సంతరింప జేయటం- వంటివి ఎన్నెన్నో విజయాల అధిరోహణం!

'ఈ మాసపు పాట' 'అమ్మ' 'మువ్వల నవ్వడి' 'మహాకవులకు నీరాజనం' 'నాదేశం'వంటి కవి సమ్మేళనాలు' కార్యక్రమాల నిర్వహణ, విజయం డైరెక్టర్‌గా - పాలకుర్తివారి కీర్తికిరీటంలో కలికితురాయి సమాహారం!

ఇవన్నీ ఒకయెత్తు కాగా - దూరదర్శన్ సప్తగిరి కేంద్ర డైరెక్టర్‌గా వారి పాలనాదక్షతకు పరమ నిదర్శనంగా - 2006-2007ఆర్థిక సంవత్సరానికి25కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చుకోవటంతో దేశంలోనే హైదరాబాద్ కేంద్రం రెండవ స్థానాన్ని పొందింది. అలాగే, వారి పదవీవిరమణ సంవత్సరం-2010లో దేశం మొత్తం మీద హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం ప్రసారభారతిచే అత్యుత్తమ కేంద్రంగా ప్రకటింపబడింది.

ఈ అనుభవాల అక్షరమాలిక అనేక సంఘటనల, సంభవాల పంక్తిరథం! వాటన్నిటినీ అనుద్వేగకరంగా, నిరపేక్షతో చెప్పారు మధుసూదనరావు గారు.

అయితే, అంతకంతగా ఆ కథనంలో ఆత్మీయతా ఆర్ద్రస్పర్శను అలది చదువరిని అలరించారు. ఇదీ స్వీయ కథనంలోని ప్రత్యేకత!

అలాగే, మొత్తం గ్రంథసారాన్ని అర్థం చేసుకున్నప్పుడు, ఈరచనలో పాలకుర్తి వారు ఎలాంటి శషభిషలు లేకుండా తమ నిర్మల జీవన మనోధర్మాన్ని తేటపరచారు. ఒక్క ఉదాహరణ చూడండి:

..... 'భాషకు మార్పు సహజం. కాల ప్రవాహంలో అనేక కారణాలు భాషస్వరూపంలో మార్పుకు దోహదం చేస్తాయి. కానీ - మూలభాషకు మార్పు ఉండదు. 'అమ్మ' అనే పదానికి తెలుగు మాట్లాడే ప్రాంతాలల్లో ఎన్నో రూపాంతరాలు మనకు కనిపిస్తాయి. వాటన్నింటి మూల స్వరూపం 'అమ్మ' పదమే! ప్రతిదీ అంతే.

భాషలో స్థానికంగా వాడుకలో ఉండే మాండలికాలు చేరుతాయి. అలాగే మూలరూపాలైన పదాలు స్థానికులు ఉచ్చరించే విధానాన్ని బట్టి మారుతూ ఉంటాయి. భాష మనుగడకు అవి అవసరం. నిత్యజీవితంలో భావ వ్యక్తీకరణకు తనకు తోచిన విధానంలో తన భావాన్ని వ్యక్తీకరించడం వ్యక్తులకు సహజం.

ప్రతీ మనిషి ఉనికిని భాష చాటిచెపుతుంది. ఎన్నిరూపాంతరాలు వచ్చినా, చేరినా, తెలుగు నాట తెలుగు మాట్లాడే వారు మూలభాష నుంచి పూర్తిగా విడువడి ఉండలేరు.

వద్యం రాసినా, కథలుచెప్పినా, ప్రసంగాలు చేసినా, వార్తలు రాసినా, చెప్పినా - అంతటా కనినించే తెలుగు భాషకు నన్నయ సృష్టించిన తెలుగుభాషే మూలాధారం. అదే మాతృక. ఇప్పటికీ ఎప్పటికీ ఈ మూలభాషే అందరి మాటల్లో అంతర్వాహినిగా ఉంటుంది. నాకున్న ఈ ఖచ్చితమైన అభిప్రాయాన్ని నేను అప్పటినుండి ఇప్పటివరకు మార్చుకోలేదు.

ఇక ముందు మారదు. ఎవ్వరు ఏ రచన చేసినా, ఏ కావ్యం రాసినా, ఏ గేయరచన చేసినా, ఏ జానపదగేయం వినిపించినా, తమకు నచ్చిన ప్రసంగాలు చేసినా -దానిలో నన్నయ మనకిచ్చిన కావ్యభాష ఏదో ఒక రూపంలో మనకు కనిపిస్తూనే ఉంటుంది. మన ముత్తాతలను మనం ఎలా జ్ఞాపకం చేసుకుంటామో! అలాగే మనకు చక్కటి తెలుగు భాషను ఇచ్చిన నన్నయ మహాకవిని మనం జ్ఞాపకం చేసుకుంటూనే ఉండాలి.'

ఇంతకింత స్ఫాటికస్వచ్ఛంగా చెప్పిన మరో అంశం ఉద్యోగస్తులు ఆచరణాత్మకం చేసుకోవలసిన వాస్తవం. ఇదీ అదీ :

'గవర్నమెంట్ ఉద్యోగం ఎంత గొప్పదండి. రూల్ బుక్ ఉంటుంది. వ్యవస్థలో మనం మనస్సాక్షి. అంకితభావంతో పనిచేయడమే!. రూల్స్ ప్రకారం, విధానాల ప్రకారం మనం పనిచేస్తే ఏ సమస్యా ఉండదు.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించగలుగుతాం. ప్రతి వారికి న్యాయం జరుగుతుంది. ప్రజలకు సేవచేసే చక్కటి అవకాశం గవర్నమెంట్ ఉద్యోగం. గాడి తప్పితేనే ప్రమాదం. మనసా, వాచా, కర్మణ ఉద్యోగ విధులకు అంకితమైన ఉద్యోగి - "ప్రజలకు - భగవంతునికి' నిజమైన సేవకుడు. నిజమైన ప్రతినిధి. అతని పనికి అతని అంతరాత్మ సాక్షి. ఎందుకంటే ఆత్మ - పరమాత్మ వేరు కాదు గదా!

"సన్మార్గంలో పయనించే ఆత్మకు లేదా వ్యక్తికి భగవంతుడు ఎల్లప్పుడూ అండగా ఉంటాడు. దుర్మార్గంలో పయనించే 'ఆత్మ'ను లేదా 'వ్యక్తి'ని భగవంతుడు తప్పక శిక్షిస్తాడు. తప్పుచేసే ఆత్మ నా నుండి వెళ్ళిందే కదా! అని పరమాత్ముడు కనికరం చూపడు" ప్రభుత్వ సర్వీసులోనూ అంతే! చక్కగా నీతినిజాయితీలతో ఉద్యోగం చేసేవారు. ఉద్యోగానికి అంకితమయ్యేవారు."ఎప్పుడూ విజయులే!"

'దేశాన్ని, దేశ ప్రజలను, దేశ సంస్కృతీ సంప్రదాయాల్నీ నిలబెట్టడం దూరదర్శన్ ధర్మం.

ఆ ధర్మాన్ని ఆశ్రయించి అద్భుతమైన కార్యక్రమాల్ని రూపొందించి ప్రసారం చేసింది దూరదర్శన్' అన్నారు. ఇదే 'బహుజన హితాయ, బహుజన సుఖాయ'అన్న లోగో ఆంతర్యం, ఆశయం!

పుస్తకం అంతా చదివిన తర్వాత - 'పాలకుర్తి మధుసూదనరావు ఇదిపేరు. ఈ పేరున్న వ్యక్తికి ఒక ప్రత్యేకత వుంది.

ప్రతిభ వుంది. ఒక విలక్షణమైన వ్యక్తిత్వం ఉంది - అని అందరూ గుర్తించి నన్ను నిలబెట్టిన కాలం అది' అన్న రచయితమాట అక్షర సత్యమనీ, నిక్కమైన సహజోక్తి అనీ మనసారా ప్రశంసిస్తాడు - ప్రతి చదువరీ!

సృజనశీలీ, కార్యశీలీ, సంస్కృతి ఆరాధకులు అయిన పాలకుర్తి వారికి అభినందనలు

### వార్తల్లో సామాన్యుడెక్కడ?

వార్తల గర్జనలో
వెలుగులు మెరుస్తున్న తెరలపై
వాక్యాల వర్షం కురుస్తోంది

కానీ ఎక్కడో మూలన నిలబడ్డ
సామాన్యుడి నీడ
ఎవరి కంటికీ కనిపించడం లేదు!.
ముఖచిత్రాలన్నీ
అధికారపు హంగుల్లో మైమరచే
మహానుభావుల ప్రతిబింబాలే
వినిపించేవన్నీ
పీఠాలపై కూర్చొన్న వారి
పీచు గొంతుల ప్రతిధ్వనులే!
కానీ ఎందుకో
పొలంలో పగటి ఎండలకు
పచ్చని ఆవిరై ఎగసిన భూమి వాసన
రాత్రి ఆకలితో తెమలే అరుపుల శబ్దాలు
చేరేనా ఆ వార్తల గొంతులైన
మైకుల దాకా?.
అక్షరాలు ఇప్పుడు
ఆడంబరాల అడుగుజాడల్లో నడుస్తున్నాయి
'శోధన' సెన్సేషన్ ముసుగు వేసుకొని
నాటకమాడుతుంది
'నిజం' ఒక మూలన దాక్కొని
ఎవరూ తనను పట్టించుకోవడం లేదని
నిట్టూర్పు విడుస్తుంది.
సామాన్యుడి చెమట కష్టం
'గ్రాఫ్' ల వలయంలో చిక్కుకుని
ఒక ఎరుపు గీతగా మిగులుతుంది.
అతని కన్నీళ్లు
'బ్రేకింగ్ న్యూస్ బ్యానర్ మీద
చిన్న శీర్షికగా అభివర్ణించబడతాయి.
వార్తల్లో పెద్దల పాదయాత్రకు
పది పేజీలు
సామాన్యుడి ప్రాణ యాత్రకు మాత్రం
ఏ ఒక్క వాక్యమూ ఉండదు.
ఎందుకంటే అతని మరణ యాతన
ఏ వాణిజ్య ప్రసారాలకు లాభం కాదు కనుక.
ఓ తెరల రాజ్యమా...
నీ వెలుగుల్లో
ఎన్ని చీకట్లు దాగున్నాయో తెలుసా?
సడి లేని ఈ సామాన్యుడి ఊపిరి
నీ దాకా చేరకపోతే
నీ గర్జనలన్నీ శూన్య ప్రతిధ్వనులే!.
వార్తల్లో సామాన్యుడెక్కడ?
ముక్కలైన జీవితాన్ని నెట్టుకుంటూ
అక్కడే ఉన్నాడు
అక్షరాల మధ్య శిథిలమై మిగులుతూ.
అతని నిశ్శబ్దమే కావాలి
ఈ కాలపు అతి పెద్ద వార్త
అది వినిపించని వరకు
ఈ వార్తలన్నీ
మానవత్వానికి విషాద గీతాలే!

-ఆచార్య కడారు
వీరారెడ్డి
9392447007



### ఏదో ఉంది

ఒక్కోసారి
చూసేందుకు రెండు కళ్లు
చాలవేమో అనిపిస్తుంది
పొగమంచులో కొండలు కనిపించినట్టు,
చూస్తున్నామా?
ఊహిస్తున్నామా? అనిపిస్తుంది.
ఇంకోసారి
సరిగ్గా చూసేందుకు
ఒక్క కన్నే వాడాల్సివస్తుంది
సూది కన్నులో దారం పెట్టే ముసలమ్మలా,
లోకాన్ని మూసి
ఒక్క బిందువుపై నిలబడాలి.
ఒక్కోసారి
మౌనం మహాద్భుత సందేశాన్నిస్తుంది
రాత్రి చెరువు మీద
గాలి కూడా రాకుండా నిలిచినప్పుడు
నీళ్ళే ఆకాశాన్ని చదివినట్టు.
మరోసారి
ఎంత మాట్లాడినా
ఏదో మిగిలే ఉంటుంది ?
పొగమంచు కరిగిపోయాక
గడ్డి చివర ఇంకా వేలాడే నీటి బొట్టు లాగా.
కొన్నింటికోసం
చెవులు ఎన్నిసార్లయినా ఎగబడుతుంటాయి
దూరంగా వస్తున్న రైలు శబ్దం కోసం
పిల్లవాడు పట్టాల మీద చెవి పెట్టినట్టు.
ఎన్నిసార్లు విన్నా కొన్ని కర్ణభేరిపై
తామరతుంపర్లలా తేలిపోతుంటాయి ?
వర్షం పడినా
బాతు రెక్క తడవనట్టుగా.
ఆకాశాన్ని
రోజూ ఊడ్చే వెలుతురు చీపురు
మనిషికొకటి ఎవరిస్తారు ?
మనసులో పేరుకున్న
రాత్రి దుమ్ము ఊడ్చుకోవడానికి.
ఎన్ని సర్దుబాట్లో
ఎన్ని సవరణలో
మనిషి జీవితం
మళ్లీ మళ్లీ
మొదలవుతూనే ఉంటుంది.

-మువ్వా శ్రీనివాసరావు
సెల్: 9948099900



### ప్రకృతి సందేశం

వర్షం పడుతుంది
నేల సువాసన వెదజల్లుతుంది
కోయిల కూ కూ సరిగమల రాగాలతో
కూస్తుంది
పంటపొలాలు పచ్చగా చూడముచ్చటగా
కనిపిస్తాయి.
ఏదో కనిపించడం లేదని
అటు, ఇటు, పైకి చూసాను
రంగులద్దిన ఇంద్రధనస్సు
తెల్లటి కాగితంపై చిత్రంలా మెరిసింది.
ఆ విహరిస్తున్న పక్షులను చూస్తే
మనసులో ఓ ఆలోచన మొలిచింది
వాటికి పక్షపాతాలు లేవు,
బంధుత్వాల్లో భేదాలు అస్సలేవు
ఏకాకి జీవితం అందులో మహాద్భుతం
నడిచే మనిషి పక్షిలా ఎగరలేడు,
కానీ
జీవితం అనే ఈ ప్రయాణం
ఒక ప్రత్యేకమైన వరం
ఈ నగర వీధుల్లో జీవించడమే
మనకు దక్కిన అదృష్టపు వరం?

-గిద్దలూరు సాయి కిషోర్
7670828473

### యుద్ధ మేఘం - శాంతి రాగం

ఆకాశం నిండా
ఇనుప పక్షులు
నేలంతా చిందుతున్న
రక్తపు ధారలు
హోర్ముజ్ అలలపై
నిలిచిన నౌకలు
చమురు సెగలతో
రగులుతున్న ద్వీపాలు.
అధికార దాహానికి
సామాన్యులు బలి
ఆకలి కేకలతో
నిండుతున్న వీధులు
ఆయుధాల మోత
ఆగదా ఇంకా !
మానవత్వం వెలుగులు
విరియవా ఇక ?.
సామ్రాజ్యాల ఆటలు ఆగిపోవాలి
లోకమంతా శాంతితో వెలగాలి .

-మందాడి గోపీనాథ్
98850 45344



# పల్లె పదాల కవితల ముల్లె చరణ్‌దాస్ సద్దిగంౖడ

చరణ్‌దాస్‌ది ఇది రెండో కవితా సంపుటి. మొదటి పుస్తకంలో ఉన్నవూరు, దీనిలో ఉన్న వూరు ఒకటే. ఊరు కదలికల్లోనే తేడా అంతా! చూసే చూపులో తేడా ఉంది. కొత్తదనముంది. అప్పటి చరణ్ అడుగుల కంటే...ఇప్పటి చరణ్ అడుగులు కొంచెం బలపడ్డాయి.

ఇప్పుడొస్తున్న కవితా సంపుటిపేరు "సద్దిగంౖడ" పేరులోనే పల్లె, చేను, చెట్టు, పశువులు వాటితో అనుబంధమున్న రైతు, కూలీలు, పశువుల కాపరులు కండ్లముందు కదలాడుతరు. సద్ది కట్టినప్పుడు, సద్ది తిన్నంక దాని రూపం తెలుపునుంచి ఎరుపుకు మారింది. ఆకలి కడుపు అన్నంకడుపుగా మారింది దీనిని.

"బువ్వ వోనస్తున్న గంౖడపేగును
అవ్వగట్టిచ్చిన ఊరగాయ కారం
అర్ధ చంౖద్రాకారం" అని దాని త్యాగాన్ని గుర్తుచేస్తడు. అంతేకాకుండా వడదెబ్బ తలగకుండా పండుఫలాలను మోసుకురావడానికి ఉపయోగపడ్డది. అని కవిత్వంలో అద్భుతంగా చిౖతించిండు.

రైతు తనకు సహకరించిన ౖపతి ఒక్కదాని రుణం తీర్చుకుంటడు, స్మరించు కుంటడు. ఈ కవి పశువుల కాపరి నుంచి తెలుగు భాషోపాధ్యాయునిగా ఎదిగినవాడు ఇతని కవిత్వం కూడా రుణానుబంధ కవిత్వమే. రోజూ తన కడుపు నింపే బువ్వకు తోడుండె తొగరి గింజ గురించి మాటల్లో చెప్పలేనంత బాగా రాసిండు.

"ఎడ్లపొలాలకు బూరెను నేనే !
పంచమినాడు పెనంమీద ప్యాలాలు నేనే !
గటకముద్దల వులునువప్పును.
జన్నరొట్టెకు "ముద్ద వప్పును" అంటూ నిత్య జీవితంలో తొగరి గింజ రూపం మార్చుకుంటూ మనిషికి ఎంత ఉపయోగపడుతుందో కవితగా చిౖతించిండు.

ౖపసిద్ధ కవి ఎన్. గోపీ గారు... రెండు దశాబ్దాల ౖకితం 'మెతుకు' అనే గొప్పకవిత రాశాడు.

తన బతుకు కోసం పిడికెడు మెతుకుల కోసం ౖపకృతిని పూజించినట్లుగానే తెలంగాణ లో జీవిత నిర్మాతలైన గతించిన వారిని, పైతమాస పండుగు నాడు వీళ్ల త్యాగాన్ని స్మరించుకునే గొప్ప సంస్కారముంది. మనకు నిత్యజీవితంలో ఉపయోగ పడే శాట, ఇనుము, కుండ, మొదలగు అర్పిత వస్తువులు ఈ సంపుటిలో చూడవచ్చు.

అదే విధంగా చలికాలంలో అరుగులమీద పెద్ద మనుషులు నీరెండకు ఎంత స్వాంతతన పొందుతారో ఈ కవితలో







ౖపతులకు:
టి చంౖదాస్
యాపల్‌గూడ ౖగామం
ఆదిలాబాద్ మండలం
ఆదిలాబాద్ జిల్లా-504002
సెల్: 94410 17028

"అరుగుమీద గుసుండి నీరెండతానమాడి
పానం సౌఖ్యం జేసుకుంటున్నలు" అని చలికాలంలో నీరెండ మాధుర్యాన్ని సహజమైన దృశ్యం ద్వారా తెలియజేసిండు. ఇంకా దసరా సుట్టీలు, మిరు గు, ఇప్పలీదర తదితర కవితలలో ఆయా కాలల గొప్ప అనుభూతిని కవిత్వీకరించిండు.

మనిషి ౖపతిరోజు ౖబతకడానికి అత్యవసరమైన పనులు ఆగిపోతే ఎంత కష్టం, విషాదకర విషయమేమంటే ఈపనులను అసహ్యంగా, వీటిని చేసే వారిని నీచంగా చూడడం దూరంగా ఉంచడం వీరు చేసే పారిశుధ్యపనులు ఈ కులాలకు మాౖతమే పరిమితం చేయడం చాలా ఘోరం. ఇటువంటి సందర్భం లోనే కవి దృక్పథం బయట పడుతుంది. ఈ కవి మాౖతం వారి కష్టాలకు చలించి తడిగల కవిత రాసిండు.

"దప్పు మునాదిచ్చి
దండోరా గొట్టి
వార్త జెప్పె సోషల్ మీడియా
సచ్చినంక కుక్కకాలుకు తాడుగట్టి
ఊరవతల పారేసే పారిశుద్ధ్య కార్మికుడు"

ఎంత అసహ్యకరం తలుచుకుంటేనే అతనిది ఎంత గొప్ప మనుసో అర్థమవుతుంది.

గత సాహిత్య చరిౖతలో కానరాని, నిర్లక్ష్యానికి గురైన జీవితాలు నేడు ౖపధాన వస్తువులు కవిత్వం గా సుసంపన్నం చేసుకున్నయి. అసలు చరిౖత నిర్మాతలు ఇప్పుడి ప్పుడే వెలుగు చూస్తున్నరు. దేశం లో పిడికెడు మంది మొత్తం ౖపజల ౖశమతో విలాసంగా బతికితే పేదలు శరీరకష్టంతో నిజాయితీగా బతుకుతున్నారని ఈ కవి కవిత ద్వారా తన కవిత్వాంశాన్ని తెలియజేస్తున్నడు.

"కమ్మరి కొలిమి కాదా
అతని భార్యా నిండుపొద్దులమనిషి
సరుస్తున్న సమ్మెటదెబ్బ
కొత్తగేస్తున్న రోడ్డుకు
గిట్టి గొట్టుతున్న ఒడ్డెనాగమ్మ" అంటూ సమాజంలో ఎవరూ పట్టించుకోని అసలైన ౖశమ జీవు లు భారత మాతలు వీళ్లేనని గుర్తుచేస్తున్నడు.

ఒక్క స్పందన గుణం మాౖతమే కవికి ఉంటే సరిపోదు. ఆ సన్ని వేశాన్నో, సంఘటననో పాౖతలో సుందరంగా ఆకర్షణీయంగా మలిచే సౌందర్య దృష్టి కలిగి ఉండాలి. ఈ కవి ఊరు అనుబం ధాన్ని విడిచిపెట్టని కవి. అందుకే ఇతని పోలికలు కవితకు ౖపాణం పోసే విధంగా సహజంగా ఉం టయి. ఇక్కడ "ముసురు" కవిత లో... ఒక దృశ్యాన్ని ఎంతబాగా వర్ణించిండో....

"కట్టు బట్టలు దండెం మీద ఆరకనే
ఉరివెట్టుకున్నట్లు ఊగుతున్నయి" ఇదే కవితలో
"చెత్తిర్లన్నీ వొరంల సవార్లతీరు
ఊరుతిరుగుతున్నయి" పైది బాధాకరమైతే కిందిది అసాధారణం "రంగురంగుల చెత్తిర్లు" ఎంత గొప్పవర్ణన!

ఆముక్తమాల్యదలో శ్రీ కృష్ణదేవరాయలు ఒక పద్యంలో "తలపక్షచ్ఛట ౖగుచ్చిబాతులు కేదారంపు కుల్యాంతర స్థలిని నిౖదింపజూచి" అని చెరువు ఒడ్డుకు బాతులు తలల్ని రెక్కల చాటున ముడుచుకొని పండుకుంటే "అచ్చం ౖబాహ్మణుల వౖస్తాల కుప్పల్లాగున్నాయట" ౖపకృతి పరిజ్ఞానం, లోక జ్ఞానం కవికి ఉంటే ఎంత గొప్ప కవిత్వమన్న రాయచ్చుని పై కవితా వాక్యాల్లో తెలుస్తుంది.

పక్షైనా, జంతువైనా, మనిషైనా అనుబంధాలు, అనురాగాలు సర్వసాధారణం. ఈ కవి ౖపనవ మానంలో వక్షులు సంతానం కోసం చేసే ఏర్పాట్లను బహుశా! ఎవరూ ఊహించి ఉండరు. గుడ్లకచ్చిన పిట్ట అవస్థను మగ పిట్ట మౌన భాషలో బాధ్యతగా ఆరాటపడుతున్న సన్నివేశాన్ని 'పిట్టెగూడు' కవితలో...

"ఉక్కెలో తానమాడంగనే
ఆడిపిట్టె లీల్లు పోసుకున్నది.
సెక్కర్లు గావర్లు,
నిండుపొద్దుల పొట్ట
ఎగురశాతగాక మొగనివంక సూపు.
ఎరుక జేసుకున్న పెనిమిటి గూడులోనేయుండు". ఎంతగొప్ప భావుకత. ఈ కవితమొత్తం చదివితే ఇతని సహజ ౖపతిభకు జైకొట్టకుండా ఉండలేము.

మనసులు కలిసున్న చోట మనుషులు కలిసుంటరు. సానుకూలంగా ఆలోచిస్తూ, మనసును ౖపేమగా, దయగా, జాలిగా మలుచుకుంటే వారికోసం ౖపతి మనిషిలో ఒక కన్నీటిచుక్క రాలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇది కొరవడిన వారికి అందరూ యంౖతాలుగానే కనిపిస్తరు. ఇక్కడ చరణ్ 'ఆడిబిడ్డె' కవిత చదివితే...

"తమ్మున్ని ఎత్తుకొని ఆటనేర్పుతది.
అన్నను బువ్వదినుమంటది.
అవ్వసేండ్లకెల్లి రాకముందే ఇంటికి గాసం జేసుడుకు ఆసరైతది.
తల్లిగారింటి కష్టం సుఖంల దుంతీగ తీరు ముందచ్చి ఆల్తది" అని కవి సన్నివేశాన్ని సౌందర్యాత్మకంగా చెక్కిండు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ లేకపోతే బడుగు బలహీన వర్గాలు ఈ మాౖతమైనా తలెత్తుకొని తిరిగేవాళ్లుకారు.

"అంటరాని పిశాచిని పులిలా గర్జించి తరిమిండు
అౖగవర్ణ అరాచకాలపై ఉరిమిండు" అని అంబేద్కర్ కృషిని కొనియాడిండు.

మారుతున్న కాలాను గుణంగా కుటుంబంలోని ఆలోచనలు భౌతిక పరిస్థితులు ఎలా మారాయో అప్పటి జీవితంలోని మాధుర్యం ఎట్లా ఉండేదో...

"పయిలి నాడు పొయిలకాడ
ఇద్దరు గుస గుసమాటలు
ఇతడు కొన్తడు ఆమె తాలుపేస్తది
కోడి కూర కమ్మ దనంమీద సమీక్ష" అక్కడ జీతం చేతికచ్చిన వాళ్ళిద్దరి సంబరాన్ని కవిత్వంలో కమ్మగా వండి చూపించిండు. చెట్టెక్కి పండు తెంపి కిందికి దిగిన తాత్కాలిక విజయ గర్వం మధ్య తరగతిది. ౖపతి నిమిషాన్ని సౌందర్యంగా మలుచుకునే ౖపయ త్నాన్ని స్వీయానుభూతితో కవిత గా చిౖతించిండు.

ౖపపంచీకరణ వల్ల భారతీయ సమాజం పెనుమార్పులకు గురైంది. బతుకుదెరువు కోసం, సంపా దనకోసం దగ్గరివాళ్లు దూరం కావడం దూరం వాళ్లు దగ్గరయ్యి ఆదుకోవడం లాంటిది అనివార్య మైంది. ఈ విషమ పరిస్థితిని ఈ కవి కవిత గా మలచిన తీరు ఆశ్చర్య పరుస్తుంది.

"బాసర్ల అక్షరాభ్యాసం
అమెరికల సాఫ్ట్‌వేర్ ఉద్యోగం
దేశంబోయిన కొడుకుల తల్లిదంౖడికి
ఇంటిపక్కోడే కన్నకొడుకు
అనలు కొడుకు సావు కందడు.
తమ్ముని కొడుకు కుండవడ్తడు"

అంటూ విదేశాలలో ఉన్న కన్నవాళ్లు ఇక్కడి తల్లిదంౖడుల విషాద పరిస్థితిని మన కండ్ల ముందుంచిండు.

ఇంకా ఈ పుస్తకంలో సప్పుడాగినబాజ, గాన కలైంది, గాతాతనే, పూలల్లదాగున్నవా అనే స్మృతి కవితలు మనిషిలో విధేయతను పెంచుతాయి, ఓట్ల గురించి, కరోనా గురించి రాసినకవితలు ఆలోచింపజేస్తున్నయి. ఈ సంపుటిలో చరణ్ దాస్‌కు మనిషి ఉన్నతికి, సమాజ వికాసానికి కారకులైన వారిమీద ఎనలేని గౌరవ భావమున్నది. యాభై ఏళ్లనాటి ౖగామీణ భారతదేశ జీవిత చిౖతణను మనకండ్ల ముందుం చిండు. దేశౖపగతి చౖకానికి ఇందనమైన జనం ౖపతిభను మనిషిని వృత్తిని గుర్తించని మనుషుల మధ్య కూల్చలేని కులాల గోడల మధ్య బతుకుతున్నామని ఆవేదన చెందుతాడు. కవిత్వం కోసం కవిత రాయ కుండా మెరుగైన సమాజం కోసం కవిత్వం రాస్తున్న చరణ్ దాస్‌కు ఈ 'సద్దిగంౖడ' కవితా ౖపయాణంలో గొప్ప ఆనరా కావాలని ఆశిస్తూ...



-డా॥ ఉదారి నారాయణ
సెల్:9441413666

తాక్సాండె చరణ్‌దాస్ రచన "సద్దిగంౖడ" పుస్తకానికి ఉదారి నారాయణ రాసిన ముందు మాట..

గత సాహిత్య చరిౖతలో కానరాని, నిర్లక్ష్యానికి గురైన జీవితాలు నేడు ౖపధాన వస్తువులు కవిత్వంగా సుసంపన్నం చేసుకున్నయి.



## నిషేధం

ఆయుధాలు ఉన్నాయని యుద్ధాలా?
లేక
యుద్ధాలు చెయ్యాలని ఆయుధ్ధాలా?
మితిమీరిన ఆలోచనల
పర్యవసానాలా ఇవి?
లేక
ఆలోచనలు చెయ్యలేక
వీటి తయారీలా?
అసలు
ఆయుధాల అణువుల్నే నిషేధిస్తే
ఈ యుద్ధాలు ఉండనే ఉండవుగా!



-గరిమెళ్ళ కాశీఅన్నపూర్ణ
సెల్:96185 86277

## మౌనం వ్యూహాత్మకం

నిచ్చెన మెట్ల సమాజం
బక్కోని తొక్కడమే
సమంజసమన్నట్టు
నిమ్మకు నీరెత్తినట్టు
నోరెత్తకుండా నిమ్మలంగున్నది.

కుమ్మెరలో కులాహంకారానికి
కడుపు కోతకు గురైన తల్లిని
ఊరడించడానికి ఉరికిరాని జనం
కండకావరానికి కాపు కాస్తు
బలవంతుని వైపు తూగుతున్నది.

కోవా బన్నును బజారుకీడ్చి
అసంబద్ధ వాదనలతో అలసినట్టు
మాట్లాడవలసిన చోట
మాట్లాడకుండా
మైకులు ముఖం తిప్పేసుకుని
తిరుగుతున్నవి

మస్కా మీడియా
మతలబేమి తెలియనట్టు
ముక్తసరిగా మూకాభినయం చేస్తు
ముతకగా మూతి
ముడుచుకుంటున్నవి
ఇదెక్కడి వివక్ష
ఇదేమీ కువార్కం
ఎంతటి కర్కశం
మేమెట్లామీ బంధువులంకాలేమో
అప్పుడప్పుడు తెలుస్తూనే ఉంది
సింధువులం బిందువులం
కాలేమని

పాపాత్ములకు తెలియదా?
పసిపాపలు పరమాత్మ
స్వరూపమని
పానం తీసి పరారైతే
ౖపభువులు వదిలిన ౖపజాచైతన్యం
వదలదని
ౖపచండ ౖకాంతి తో ముంచకుండా
ఉండదని.



-డా॥ ఎడ్ల కల్లేశ్
9866765126

## అక్షరం

ౖపపంచం నిౖదిస్తున్నా
అక్షరాలు మాౖతం
జాగరణ దీక్షలో
నిలిచిన దీపస్తంభాలు;
నిశ్శబ్దంగా ౖపశ్నించడానికి
పదాలుగా రూపమెత్తి
మస్తిష్క గర్భగృహంలో
విప్లవ జ్వాలను రగిలించే
కాగడాలై మండుతున్నాయి
అవి పద్యమై, పాటై, కవిత్వమై
కనువిప్పు కలిగించే
కాంతిరేఖలు;
నిగూఢంగా ఉద్భవించినా
ఎన్నో ఉద్యమాలకు
ఊపిరిగా మారి
చరిౖత చౖకాన్ని తిప్పిన శక్తులు
ఒక్కో అక్షర ధ్వని శబ్దమై
మార్మోగిన వేళ
కోట్ల ధనమైనా వెలకట్టలేని
విలువల రూపంగా
మనసుల నిక్షేపాల్లో
నిలిచిపోతుంది
అక్షరం
ఆయుధంగా మారినప్పుడు
అసత్యాన్ని ఛేదించే సత్యఖడ్గం
చీకట్లను పారౖదోలే జ్యోతి
ౖపపంచాన్ని పరిరక్షించే పరమ
శక్తి అక్షరమే అని చెప్పనక్కర్లేదు,
ఎందుకంటే మేల్కొన్న ఒక అక్షరం
లక్షల మనుషుల మనస్సులను
మేల్కొలిపేమహా
శంఖనాదం.



-పోలీస్ భీమేశ్
9505255218

## ౖపకృతికి ఏమైంది !

అందమైన ఆకాశం
ఆవిరైపోతుంది అవని అస్తి :
పంజరముగా మారుతుంది
గాలానికి గాలి చిక్కి విల విల
కొట్టుకుంటుంది.
నీరు నిర్మాణాలకు బలై కర్పూరం
దీపం అవుతుంది.
భూమండలం సూర్య మండలమై
నిప్పులు చిమ్ముతుంది
టిక్ టెక్కుల హైటెక్ అభివృద్ధి
మానవాళి
గొంతు నులిమే శక్తి సమృద్ధి
ౖపకృతికి గొడుగు పట్టాలి
మనిషి బతికి బట్ట కట్టాలి



-పూసాల సత్యనారాయణ
9000792400

# ఉన్నత పర్వత పంక్తులు



-మౌనశ్రీ మల్లిక్
8919338546

కవిత్వంలో మినీ కవితా ౖపౖకియకు గొప్ప ఆకర్షణ ఉంది. ఇది భారతదేశంలోనే కాదు, ౖపపంచ వ్యాప్తంగా మినీ కవితలకు ఆదరణ ఉంది.

హైకు మొదలుకొని, తెలుగులో నానీలు, నానోలు, రెక్కలు, మొగ్గలు, చుక్కలు, వ్యంజకాలు, శ్రీ పదాలు ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. తెలుగులో ఉన్నన్ని మినీ కవితా ౖపౖకియలు మరే మరి భాషలో ఉండకపోవచ్చు. ఈ కోవలోనే అంకురించి, అద్భు తమైన ఆదరణ పొందుతున్న ౖపౖకియ మణిపూసలు. వందలాది కవులు ఈ ౖపౖకియకు ఆక ర్షితులై, విరివిగా మణిపూసలు రాస్తున్నారు. చాలా పెద్ద సంఖ్యలో పుస్తకాలు కూడా వేస్తున్నారు. ఇది అభినందించదగ్గ విషయం.

సాహితీ మిౖతుడు వడిచర్ల సత్యం సృజించిన ఈ ౖపౖకియ ఇంత గొప్పగా ౖపజాధరణ పొందడానికి కారణం ఉంది.

మణిపూసలు ౖపౖకియకు ఒక నిర్దుష్టమైన నిర్మాణ ౖకమం ఉంది.

ఇందులో నాలుగు పాదాలు ఉంటాయి.

1, 2, 4, పాదాల్లో అంత్యానుౖపాస మరియు 10, 11, 12 మాౖతల నుండి ఏదైనా ఒకే సంఖ్యను ఉపయోగించాలి. అనగా 1వ పాదంలో ఎన్ని మాౖతలుంటే 2, 4, పాదాల్లో కూడా అన్ని మాౖతలే ఉండాలి.

3వ పాదానికి అంత్యానుౖపాస ఉండరాదు 10 నుండి 12 వరకు ఎన్ని మాౖతలైనా ఉండవచ్చును.

3, 4 పాదాలలో కవిత మెరుపు ఉండాలి.

లఘువును ఒక మాౖతగా, గురువును రెండు మాౖతలుగా లెక్కిస్తారు. ఇది అందరికీ తెలిసిన విషయమే.

దీని నిర్మాణ పద్ధతి చాలా బాగుంది. అందుకే కవితా ౖపియులు రాయడానికి ఇష్టపడి, చదవడానికి పాఠకులు ఆకర్షితులవుతున్నారు.

ఇలాంటి నిర్మాణ పద్ధతులు ఉన్న కవితా ౖపౖకియలు 10 కాలాలపాటు వర్ధిల్లుతాయి. మన తెలుగు పద్యం కూడా అంతే కదా. ఏ భాషలో లేని పద్యం, మన తెలుగులో ఇప్పటికీ వర్ధిల్లడానికి కారణం పద్యానికి ఉన్న నిర్మాణ పద్ధతే. వ్యాకరణ బంధనాలను తెంపుకొని, ఇంత ఉధృతంగా వచన కవిత్వం వస్తున్నప్పటికీ, పద్యానికి ఉన్న ఆకర్షణ ఇంకా తగ్గలేదు. ఎందుకంటే చాలామంది మిౖతులు ఇప్పటికీ కూడా పద్య సంపుటాలు తీసుకొస్తున్నారు. సరే, ఈ విషయాలన్నీ పక్కన పెడితే వడిచర్ల సత్యం ఏ క్షణాన ఈ మణిపూసలు ౖపౖకియను మొదలెట్టాడో తెలియదు. కానీ చాలామంది లబ్ధ ౖపతిష్ఠలైనటువంటి కవులు కూడా మణిపూసలు రాస్తూ ఉండడం నేను గమనించాను. తప్పేముంది? చాలామంది అనుకుంటారు వేరొకరు సృజించిన ౖపౖకియను నేనెందుకు రాయాలి అని. మనందరం కూడా ఎవరో ఒకరు సృష్టించిన ౖపౖకియలనే రాస్తున్నామనే సంగతి మర్చిపోవద్దు. మంచి ఎందులో ఉంటే అందులో కొనసాగడం మంచిది.

భాష పట్ల కాస్త అవగాహన కలిగి ఉంటే అద్భుతమైన మణిపూసలు రాయవచ్చని నాకు అర్థమైంది. చాలామంది రాసిన మణిపూసలను నేను సామాజిక మాధ్యమాలలో చదువుతూ ఉంటాను.

వడిచర్ల సత్యం వృత్తిపరంగా ఉపాధ్యాయుడు. సంస్కార వంతుడు. మానవీయ విలువలు గల ఉత్తమ పౌరుడు. అలాగే సమాజాన్ని, మనిషి ౖపవృత్తిని అంచనా వేయగల సమర్థుడు.

సగటు మనిషి మనస్తత్వాన్ని తెలియజేసే ఒక మణిపూసను గమనించండి.







ౖపతులకు:
నీల్‌కమల్
బుక్ లింక్స్,
నారాయణ నాయక్
కాంప్లెక్స్, గాంధీగజ్‌నానా
మందిర్, కోఠి,
హైదరాబాద్-500 001
సెల్: 9121001238

వడిచర్ల సత్యం రచించిన 'వెయ్యి మణిపూసలు' కావ్యమునకు మౌనశ్రీ మల్లిక్ రాసిన ముందు మాట...

"ఒప్పు జరిగితే నాది
తప్పు జరిగితే నీది
ఇట్లాంటి మాటలే
కొట్లాటలకు పునాది"
అంటారు.

ఇది విశ్లేషణ అవసరం లేని కవిత. నిజమే కదా! మనిషి సాధిం చిన విజయాలన్ని తానే స్వయంగా సాధించాలని ౖపకటించుకుంటాడు. ఒకవేళ అపజయం పాలైతే, ఆ సలహా ఇచ్చిన వారి మీద తోసేస్తాడు. అంటే ఒక నిలకడ లేని అహంకార భావం సగటు మనుషి ఉంటుంది. ఇలాంటి ఆలోచన విధానం ఉన్నవారితోనే గొడవలు మొదలవుతాయని ఎంతో చక్కగా చెప్పారు. ఈరోజు తల్లిదంౖడుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. వారు బతికుండగానే నరకాన్ని అనుభవిస్తున్నారు. చాలామంది కొడుకులు తల్లి దంౖడులను వదిలి పెట్టి విదేశా లకు వెళ్లి స్థిరపడుతున్నారు. సరే అలా వెళ్లడం తప్పొప్పుల సంగతి పక్కన పెడితే, వారి యోగక్షేమాలను పూర్తిగా విస్మరిస్తున్నారు.

ఆ విషయాన్ని తల్లిదంౖడులు గుండె ల్లో పెట్టుకు ంటున్నారే తప్ప, ౖపపంచానికి నివేదించడం లేదు. నిజంగా వృద్ధాప్యంలో పిల్లలు తల్లిదం ౖడులకు దూరంగా ఉండటం కంటే నరకం మరొకటి ఉండదు. కష్టం తెలియకుండా ఎంతో అల్లారుముద్దుగా పెంచిన తల్లిదంౖడులను దిక్కులేని వాళ్ళను చేస్తున్న పిల్లలను మనం చూస్తున్నాం. నేటి కాలపు పిల్లలకు తల్లి దంౖడులు సంపాదించిన ఆస్తులు కావాలి. తమ జన్మకు కారణమైన వారు అవసరం లేదు. కొంతమంది వృద్ధులను, కొడుకులు కోడళ్ళు కలిసి కొట్టడం కూడా చూస్తున్నాం. మరి కొంతమంది వాళ్ళను నడివీధిలో వదిలేసి వెళుతున్న సంఘటనలను కూడా చూస్తున్నాం. ఇలాంటి అమానవీయ విషయాల పట్ల కవి గురిపెట్టి ఎన్నో అద్భుతమైనటువంటి కవితలు రాశారు.

చాలామంది మనలో ఇప్పటికి కూడా ఇతరులపై ఆధారపడి జీవిస్తుంటారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని కాలం వెళ్లదీస్తుంటారు. ఎవ్వరు మనకు ఏమీ చేయరు. మనమే ఇతరులకు ఏదైనా చేసే స్థాయికి ఎదగాలి. అందుకు మొట్టమొదట కావాల్సింది ధైర్యం. చిన్న పని చేస్తే ఎవరు ఏదో అనుకుంటారనే ఆలోచనలు మానుకోవాలి. రూపాయి రూపాయి కలిస్తేనే మూలధనంగా ఏర్పడుతుంది. చిన్న స్థాయి నుంచి ఎదిగినప్పుడే జీవితం యొక్క విలువ కూడా తెలుస్తుంది.

కాబట్టి నీకు మొదట కావలసింది ధైర్యం అంటూ.. ఒక అద్భుతమైన మణిపూసను రూపొందించారు.

"నీ ధైర్యమే నీకు గూడు
ఏ స్థితిలో నీవున్నను
నీ ధైర్యమే నీకు తోడు!"

ఇలా అనడంలో ధైర్యం యొక్క ౖపాముఖ్యతను తెలుస్తుంది. ధైర్యం అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధం. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం కూడా ఉండాలి. లేకుంటే ఒక్కోసారి అది ౖపాణాలకు కూడా ముప్పుగా మారుతుంది.

ఇకపోతే మనుషుల్లో మూర్ఖులు కూడా ఉంటారు. చెడు జరుగుతుందని తెలిసి కూడా కొన్ని పనులు వారు చేస్తూనే ఉంటారు. వాటి వల్ల జరిగే పరిణామాలు కూడా వాళ్లకు తెలుసు. వ్యసనాల బారిన పడిన వాళ్లకు చాలా రకాల సమస్యలు తలెత్తుతాయని తెలుసు. కానీ అందులో నుంచి బయట పడలేరు. దానికి కారణం బయటపడాలని ఆలోచన వారికి ఉండదు. అందుకే ఈ విచిౖతమైన సమస్య మీద ఒక అద్భుతమైన మణిపూసల సృష్టించారు.

"మారినోడు ఎదుగుతాడు
మారనోడు మునుగుతాడు
మంచిని పోషించినోడె
మాధవుడై వెలుగుతాడు"

ఇదంతా మనోవైజ్ఞానిక శాస్ౖతంగా అనిపించింది. తప్పు తెలుసుకుని మధ్యలో మారితే బోయవాడు వాల్మీకిగా మారిన చరిౖత మనకు తెలుసు. మారకుండా మధ్యలోనే జీవితాన్ని ముగించుకున్న వాళ్లు కూడా మనలో చాలామంది ఉంటారు. మనం ఏం చేసినా, చివరికి మంచి మాౖతమే మనల్ని ఉన్నతులుగా ౖపపంచంలో నిలబెడుతుంది. మరింత నిబద్ధతగా ఉంటే మనిషి దేవుడుగా మారుతాడని నిరూపించిన కవిత ఇది.

'వెయ్యి మణిపూసలు' పేరుతో తెలుగు సాహిత్య చరిౖతలో అద్భుతమైన కవితా సంపుటిని తీసుకు వస్తున్న మిౖతుడు సత్యంకు అభి నంద నలు తెలియజేస్తున్నాను. నేను వెయ్యి మణిపూసలు మొత్తం చదివాను. పాఠశాలల్లో, కళాశాలలో గోడలపై నినాదాలుగా రాయి దగ్గ మణిపూసలు ఉన్నాయి. ఉత్తమ ౖశేణి కవితా సంపు టిని తీసుకు వస్తున్న మిౖతుడికి అభినందనలు.



## కొత్త తరానికి స్వాగతం

వయసు పెరిగే కొద్దీ
ఓపిక సన్నగిల్లుతుంది
ఆదాయానికి అంతరాయం
అయినంత మాౖతాన
మనిషి కాకుండా పోతాడా!
గత వైభవం గాలికెగిరి పోతుందా!
ఎవరి కోసం ౖశమ స్వేదంలో
పడి, కరిగిపోయాడో, వారె
విలువలు మర్చి, బరువని భావిస్తే ఎలా?
కొందరి ఆడవారి దృష్టిలో
తల్లికి ఒక న్యాయం
అత్త గారికింకో న్యాయమా?
పెళ్లి కానంత వరకు మనం అనేవారు
భార్య అడుగు పెట్టగానే
నాది, నీది అనటం ఆశ్చర్యమే కదా!
ఆ మలుపులో ఉన్న మతల బేమిటి?
మనసు వైసాల్యాన్ని కోల్పోవటమే కదా!
లేదా, స్వార్ధ కుసుమం అంకురింటమా?
రెండింటి నడుమ తేడా లేకున్నా
ఫలితం రాల్చిన చినుకుల ధార ఒక్కటే
ఏ ఎండకా గొడుగు పట్టే వాళ్ళుంటారు
వీరి ఆలోచనలు మరీ ౖపమాదకరం
అత్యవసరం అనుకున్నప్పుడు
ౖపక్కకు తప్పుకుని కనుమరుగవుతారు
కాలంతో పాటు మనుషుల్లోనూ
మార్పు సహజమని అనుకుంటే ఎలా?
దారి తప్పిన వాళ్ళను తిరిగి
గాడిలో పెట్టి నడిపించాలి
గతపు చైతన్య కిరణ వెల్లు రేఖల్ని దర్శిస్తూ
కొత్త తరమందుకు
ఊరికూ నిలవాలి.



- ఎస్.ఆర్. పృథ్వీ
సెల్:9989223245

## ౖపేమ కావ్యం..!

రెండక్షరాల పూరేఖలపై
మకరందం సేవించే తుమ్మెదలా
మనసు సంపూర్తిగా వాలింది
సుతిమెత్తని పౖతాలపైన
ఆలోచనల్ని పరిచి కూర్చుంది .

చిరునవ్వుల తొలకరిలో
తడిసి ముద్దైపోతూనే
మురిపాల పాన్పుపై వాలిపోయి
ౖపేమ కావ్యానికి రంగులద్దింది
మరచిపోని అనుభూతుల్ని
మనసు నిండా నింపుకుని
ఆహ్లాదంతో చేరి ఆనందించింది.

ఎదురు చూపులను వర్ణిస్తూ
విరహ వేదనను చల్లార్చుతూ
మరో వాక్యానికి శ్రీకారం చుట్టింది
మధుర జ్ఞాపకాల ఊయలలో
మైమరచిపోతూ ఊగుతూనే
ౖపేమ రసంతో కడుపు నింపింది
గుండె గూటిలో ఒదిగిపోతూ
నిర్మలమైన కాలంతో కలిసిపోతూ
నిశ్చలమైన మనసుతో
కమ్మనైన ౖపేమ కావ్యానికి
శ్రీకారం చుడుతూనే
తనలో తాను మైమరచిపోయింది



-నరెద్దుల రాజారెడ్డి
సెల్:9666016636

# మహారాష్ట్రలో తెలుగు వారి దశ-దిశ మార్చే మలుపులు

మహారాష్ట్రలో తెలుగు వారు, తెలుగు మూలాలున్నవారు ఒక కోటి సంఖ్యకు పైగా ఉన్నా, సామాజికంగా, రాజకీయంగా మనం ఎదగవలసిన ఎత్తుకు ఎదగ లేదు. దానికి ముఖ్య కారణం, కుల సంఘాలు, గ్రామ సంఘాలు, ప్రాంత సంఘాలుగా కొన్ని వందల సంస్థలు ఉండి కూడా, మన తెలుగు ప్రజల మధ్య ఐక్యత లేకపోవడమే. మన తెలుగు వారి సంఘాల మధ్యే, ఈర్ష్యా అసూయలు, పదాధికారుల అహాలు పొడసూపి, మన వారి అభివృద్ధికి ఆటంకాలుగా మారాయి.

మహారాష్ట్ర మొదటి సభాపతి తెలుగు వారు, ఆ తర్వాత ఉపసభాపతి తెలుగువారు, సోలాపూర్ పట్టణ మొదటి మేయర్ తెలుగు వారు, ఒకప్పుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగు మూలాలున్నవారు, గతంలో కొందరు తెలుగు వారు పార్లమెంట్ సభ్యులుగా, మహారాష్ట్ర శాసన సభ సభ్యులుగా ఉన్నారనీ, మునుపు ముంబయి మేయర్లుగా తెలుగు వారు చేశారనీ గొప్పలు చెప్పుకోవడమే కాని, గత పాతికేళ్లలో రాజకీయంగా ఎంత మంది తెలుగువారు రాజకీయంగా ఎదిగారంటే, పెద్దగా చెప్పుకోదగ్గ పరిస్థితి లేదు. మహారాష్ట్రలో అసూయ మంటల్లో కాలిపోతున్నారు. మార్ఘూ మహారాష్ట్ర తెలుగు మంచ్ తో మొదలైన వీరి కలయిక, ఇప్పుడు మహారాష్ట్ర తెలుగు సంఘాల సమాఖ్య (FEDERATION OF TELUGU ASSOCIATIONS OF MAHARASHTRA, F-TAM)గా బలపడి, ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలతో దూసుకు పోతోంది. మహారాష్ట్రలోని

**కలిసి వుంటే కలదు సుఖం**

తెలుగు వారి ఖ్యాతిని దశ దిశలా వ్యాప్తింప జేస్తోంది. తెలుగు వారి దశను, దిశను మారుస్తోంది. బి.జె.పి. తెలుగు సెల్ స్థాపనకు దారి తీసిన వారి కష్టం, మహారాష్ట్రలో తెలుగు వారు రాజకీయంగా కూడా ఎదగడానికి తోడ్పడుతోంది.



అప్పటి మహారాష్ట్ర గవర్నర్ శ్రీ సి. విద్యాధర రావుని F-TAM బృందం సన్మానిస్తున్న దృశ్యం. చిత్రంలో గంజి జగన్ బాబు, కిషన్ రెడ్డి. మహారాష్ట్ర మంత్రి ఆశీశ్ శేలార్, కంటె అశోక్.

మన కంటే తక్కువ సంఖ్య ఉన్న ఇతర భాషల వారు మేయర్లుగా, మంత్రులుగా చేశారు, చేస్తున్నారు. మహారాష్ట్రలో మన తెలుగు వారికి తగిన గుర్తింపు, పాలనలో వారి భాగస్వామ్యం సాధించాలనే ఉద్దేశ్యంతో "మహారాష్ట్ర తెలుగు సంస్థల సమాఖ్య – ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్స్ ఆఫ్ మహారాష్ట్ర" (FEDERATION OF TELUGU ASSOCIATIONS OF MAHARASHTRA, F-TAM) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్థ, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న తెలుగు వారందరిని ఒక్క త్రాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తోంది. దానికి కర్త, కర్మ, క్రియ శ్రీ గంజి జగన్ బాబు మరియు శ్రీ అశోక్ కంటె గార్లు. మహారాష్ట్రలో, ముఖ్యంగా ముంబయిలోని తెలుగువారి సంఘాలను ఒక్క త్రాటిపై తెచ్చే ఉద్దేశ్యంతో, ముంబయికి తలమానికమై, గదులు సభాగృహాలు ఉన్న సంఘం ఆధ్వర్యంలో, ఒక సమావేశం నిర్వహించడం జరిగింది. ఐతే ఆధిపత్యంపై ఏకాభిప్రాయం కుదరక, పదాధికారుల వ్యక్తిగత అహాల వల్ల అది

గంజి జగన్ బాబులో ఒక దార్శనికుడు ఉన్నాడు. మహారాష్ట్రలో తెలుగు వారి అభివృద్ధికై అతని వద్ద ఎన్నో ప్రణాళికలు ఉన్నాయి. కంటె అశోక్ గారిలో ఒక సమర్థవంతమైన నిర్వాహణ దక్షుడు ఉన్నాడు. ఆయనకు మహారాష్ట్రలోని, ముఖ్యంగా ముంబయిలోని అన్ని సంఘాలతో సత్సంబంధాలున్నాయి. పలు సాంస్కృతిక బృందాలతో అనుబంధం ఉంది. గంజి జగన్ బాబు పాలు అయితే, కంటె అశోక్ పంచదారగా ఆ పాలకు ఒక కొత్త రుచిని చేకూరుస్తున్నాడు. వారి కలయిక మహారాష్ట్రలోని తెలుగు ప్రజలకు తీయని పాల రుచినిస్తోంది. తెలుగువారు సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి తోడ్పడుతోంది.

ప్రపంచవ్యాప్తంగా పేరు గాంచిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి గారిని F-TAM, 2022 లోనే ముంబయికి రప్పించి, మూడు వేల మంది కూర్చునేలా, ఆసియా ఖండంలోనే అతి పెద్దదయిన షణ్ముఖానంద సభాగృహంలో, ఆయన ద్వారా ముంబాయి తెలుగు





2025 జనవరి లో హైద్రాబాద్ లోని రవీంద్ర భారతి లో తెలంగాణ – మహారాష్ట్ర మధ్య "వారధి" కార్యక్రమం F-TAM బృందం నిర్వహించిన సందర్భం. చిత్రంలో అశోక్ కంటె అప్పటి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారిని జ్ఞాపికతో సన్మానిస్తున్న దృశ్యం. చిత్రంలో ఏ. గుప్తా, గంజి జగన్ బాబు, మార్గదర్శి ఎం.డి. శైలజా కిరణ్, నటులు సాయి కిరణ్, బిక్కి కృష్ణ, మచ్చ సుభాశ్ ప్రభృతులు.

కార్యరూపం దాల్చలేదు. మనలోని అనైక్యత మరోసారి బహిర్గతమయింది. ఇద్దరు తెలుగు వాళ్లుంటే మూడు సంఘాలు ఎలా ఏర్పడతాయో బహిర్గత మయింది.

దానితో నిరాశ చెందిన అశోక్ కంటే తానే పూనుకొని కొన్ని సంఘాల సహకారంతో కొందరు పెద్దల ఆర్థిక సహాయంతో, బోనాలు, బతుకమ్మ లాంటి కార్యక్రమాలు ఒంటి చేత్తో, మూడు, నాలుగు వేల మంది తెలుగు ఆడపడుచులు పాల్గొనేలా భారీ ఎత్తున నిర్వహించాడు.

ఆ తర్వాత, గంజి జగన్ బాబుతో కలిసి మహారాష్ట్ర తెలుగు సంఘాల సమాఖ్య (FEDERATION OF TELUGU ASSOCIATIONS OF MAHARASHTRA, F-TAM) ఏర్పాటు చేశాడు.

అటు పిమ్మట, తానే పూనుకొని, F-TAM ని ప్రభుత్వం లో రిజిస్టర్ కూడా చేయించాడు. మూడు విశ్వవిద్యాలయాల అధినేత, విద్యాధికుడు, పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీకలకు మానేజింగ్ డైరెక్టర్ గా పని చేసిన అనుభవం ఉన్న, డా. పుచ్చా వేంకట రమణ గారు ఆర్థికంగా హార్దికంగా F-TAM కి అండ దండలుగా ఉంటూ, దానికి గౌరవ చైర్మన్ గా ఉన్నారు. గంజి జగన్ బాబు అధ్యక్షుడుగా మరియు కంటె అశోక్ కార్యదర్శిగా F-TAM ని పరుగులు పెట్టిస్తున్నారు.

గంజి జగన్ బాబు మరియు కంటె అశోక్, మహారాష్ట్ర సామాజిక రంగంలో విప్లవం సృష్టిస్తున్న జంట.

వారు చేసే సమాజసేవ తాకిడికి, ఎన్నో సంవత్సరాల నుండి తిష్ట వేసుకున్న సంఘాల పెద్దలు విలవిల లాడుతున్నారు.

ప్రజలకు గంజి జగన్ బాబు మరియు కంటె అశోక్ గార్లు, ఆధ్యాత్మిక ప్రవచనం అందించారు. ప్రముఖ కవి, రచయిత పేరడి కి పెట్టింది పేరైన శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు గారిని పిలిపించి ముంబాయి కవులను వారిని ఒకచోట కలిపి దాదాపు పన్నెండు వందల మందితో నిండిన హాలు మొత్తం నవ్వుకునే పేరడి ని పండించేలా చేశారు. గరికపాటి నర్సింహారావు గారి ద్వారా 2024 నుండి 2025 లో మొత్తం 7 కార్యక్రమాలు ముంబాయి చెంబూర్, పోవాయ్, ఐరోలీ, ఖార్ ఘర్, భీవండీ , సోలాపూర్ లలో ఘనంగా నిర్వహించిన ఘనత F-TAM ది. అది ఎంతైనా మెచ్చుకోతగ్గ విషయమే.

ఇక ప్రత్యేకంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గారిని ముంబయికి రప్పించి, మార్చి 14 & 15, 2026 శని, ఆదివారాలు రెండు రోజులు, ఐరోలీ, చెంబూర్ లలో ఆయన అమూల్యమైన ప్రవచనాలు అందజేసేలా ఏర్పాటు చేశారు F-TAM వారు.

అలాగే తెలుగు విద్యార్థుల కై మార్గదర్శనానికై కొన్ని కార్యక్రమాలు, ఏబిల్ షిప్పింగ్ అధినేత శ్రీ గణేశ్ బింగి గారి ఆర్థిక సహకారంతో వేయి మంది విద్యార్థులకు విద్యా విషయక సలహాలతో పాటు పెన్ డ్రైవ్ లు వితరణ చేశారు. విద్యార్థులకు అలాంటి ఎన్నో కార్యక్రమాలు ఇంకా నిర్వహిస్తూనే ఉన్నారు.

సామాజిక, ఆధ్యాత్మిక కార్యకలాపాలతో పాటు ముంబయిలోని మన తెలుగువారు రాజకీయంగా కూడా ఎదగాలనే ఉద్దేశ్యంతో శ్రీ గంజి జగన్ బాబు గారు, శ్రీ అశోక్ కంటె గారు, ముంబయి బి.జె.పి. పెద్దలతో సత్సంబంధాలు ఏర్పరచుకున్నారు. వారి అకుంఠిత ప్రయత్నాల వల్ల బి.జె.పి. పార్టీ వారు మనల్ని గుర్తించి 07-02-2017 న అప్పటి బి.జె.పి. ముంబయి అధ్యక్షులు, అడ్వకేట్ ఆశీష్ శేలార్ గారు శ్రీ గంజి జగన్ బాబు గారిని బి.జె.పి. ముంబయి తెలుగు సెల్ సమన్వయకునిగా, నియమించారు. శ్రీ మంగల్ ప్రభాత్ లోఢా గారు బి.జె.పి. ముంబయి అధ్యక్షులుగా నియమింప బడ్డాక తేది 17-10-2020 న బి.జె.పి. ముంబయి కార్యవర్గంలో మన బి.జె.పి. తెలుగు సెల్ ను చేర్చి, దానికి శ్రీ జగన్ బాబు గంజి గారిని ప్రముఖులుగా ప్రకటించారు. ఆ తర్వాత శ్రీ గంజి జగన్ బాబు మరియు శ్రీ అశోక్ కంటే గారి జంట మన తెలుగువారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో ఎన్నో సంప్రదింపులు జరిపారు. వారు రకరకాల సామాజిక / సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఎప్పుడూ ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తూనే ఉన్నారు. ముంబయిలో బి.జె.పి. తెలుగు సెల్ బాధ్యునిగా శ్రీ గంజి జగన్ బాబు గారి నియామకంవల్ల ప్రభుత్వ అధికారులతో, మంత్రులతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. తెలుగు మూలాలున్న శ్రీ సుధీర్ మునగంటివార్ గారితో అంతకుముందే మార్ఘూ మహారాష్ట్ర తెలుగు మంచ్ కార్యకలాపాల ద్వారా, శ్రీ గంజి జగన్ బాబు గారికి, అశోక్ కంటె గారికి మంచి పరిచయం ఉండింది. ఆ అనుబంధాల చొరవతో అప్పటి మహారాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రివర్యులుగా కూడా ఉన్న శ్రీ సుధీర్ మునగంటివార్ గారిని మహారాష్ట్ర ప్రభుత్వం ద్వారా మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమి ఏర్పరచాలని కోరడం జరిగింది. దాని పర్యవసానమే తేది 08-10-2024 న మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమి ఏర్పడి శ్రీ పి.వి. రమణ గారి అధ్యక్షతన ఓ నిర్వాహక బృందం ఏర్పడినట్టు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఆ ఏర్పాటు వెనుక శ్రీ జగన్ బాబు గంజి మరియు శ్రీ అశోక్ కంటే గారి మూడేళ్ల కృషి ఉంది. దాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, కొన్ని సంస్థలు మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమి ఏర్పడడానికి ఏ మాత్రం చొరవ చూపకుండా, కేవలం విమర్శలకే పరిమితం అవుతున్నాయి. ఒక ప్రభుత్వం, ఇతర భాష సాహిత్య అకాడెమి ఏర్పరచడం ఆషామాషీ వ్యవహారం కాదు. దాని వెనుక F-TAM వారు, ఆయా సాంస్కృతిక మంత్రిత్వ శాఖతో ఎన్నో సందింపులు జరుపబడిన చరిత్ర ఉంది.

ఐతే ఇక్కడ మన తెలుగువారు గమనించని అంశం, తాము ఏ మాత్రం బాధ్యత తీసుకోకుండా, ఏ ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టకుండా కేవలం విమర్శించడం మాత్రమే. అత్యుత్సాహంతో కొన్ని కార్యక్రమాలు, ఇతర సంస్థలను, పదాధికారులను సంప్రదించకుండా F-TAM చేపట్టిన సందర్భాలు ఉండి ఉండవచ్చు. ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తుల్లో, కొన్ని లోపాలు ఉండవచ్చు. అలా అని ఆ వ్యక్తులు చేపట్టిన అన్ని పనులను తప్పుపట్టి, వారి కార్యక్రమాలలో పాల్గొనక పోవడం సరి కాదు. ఆయా పనుల రూపం, అవి సామాన్య తెలుగు ప్రజల సంక్షేమానికి ఎంత ఉపయోగ పడగలవో ఆలోచించాల్సిన అవసరం ఉంది. మంచి పనులను సమర్థిస్తూ, తమకు నచ్చని పనులకు దూరంగా ఉంటే, సమాజహిత కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. ఇంకో విషయం, తాము సంస్థలో సభ్యత్వం తీసుకొని, ప్రశ్నిస్తే జవాబు చెప్ప వలసిన బాధ్యత F-TAM పదాధికారులపై ఉంటుంది. తద్విరుద్ధంగా, దూరంగా ఉండి, విమర్శిస్తే దానికి విలువ ఉండదు. F-TAM కి జవాబుదారీ ఉండదు. ఇంగ్లీషులో ఓ నానుడి ఉంది. నీముఖ్స, FOLLOW OR GET OUT OF THE WAY" సత్తా ఉంటే నాయకత్వం వహించాలి, లేక పోతే నాయకులను అనుసరించాలి, కానీ అవేవీ చేయకుండా ఇతరులు చేసే మంచి పనులకు అడ్డంకులను సృష్టించడం మంచిది కాదు.

మహారాష్ట్రలో కొత్త మంత్రివర్గం ఏర్పడ్డాక, ఇతర సాహిత్య అకాడెమీల బృందాల తోపాటు, మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమి నిర్వాహక బృందం కూడా రద్దయింది. కొత్త నిర్వాహక బృందం ఏర్పడలేదు. ఐతే శ్రీ జగన్ బాబు గారు శ్రీ అశోక్ కంటె గారు, డా. అంబల్ల జనార్దన్ గారు, కార్యక్రమ సమన్వయకులుగా ఉండి, మహారాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపి ఈ ఆర్థిక సంవత్సరం, మహారాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దాని ఫలితంగా ఈ ఆర్థిక సంవత్సరంలో తేది అక్టోబర్ 08, 2025 న డా. అంబల్ల జనార్దన్ గారు, మున్షీ ప్రేంచంద్ గారి 'కఫన్' కథ ఆధారిత హిందీ నాటికను, తెలుగులోకి అనువదించి, ముఖ్య పాత్రలో నటించిన "శవ సంస్కారం" నాటిక తో మహారాష్ట్ర రాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమి కార్యక్రమాలు మొదలయ్యాయి. ఆ తర్వాత మరో ఎనిమిది కార్యక్రమాలు, 24-03-2026 వరకు మహారాష్ట్ర రాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమి ద్వారా జరిగాయి. మహారాష్ట్ర ప్రభుత్వం, మహారాష్ట్ర రాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమి ద్వారా, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించింది. ఎందరో కవులను, కళాకారులను వెలుగు లోకి తెచ్చింది. వారికి గౌరవ పారితోషికాలు ఇచ్చింది. ముంబయి, నవీ ముంబయి, భివండీ, థాణే, చంద్రపూర్, పుణే మొదలగు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలు, మహారాష్ట్రలో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగువారిని ఒక్క త్రాటిపైకి తెచ్చాయి. వారి మధ్య సంబంధాలు ఏర్పరచి, దూరాన్ని తగ్గించాయి. అంతే కాదు, సాహిత్య, కళా రంగాల వారికి, మహారాష్ట్ర రాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమి, భారీ పురస్కారాలు కూడా ప్రకటించింది. వాటికి కొందరు దరఖాస్తులు చేసుకున్నారు కూడా.

ఐతే కొందరు నిత్య శంకితులు, విఘ్న సంతోషులు, ఆ కార్యక్రమాలపై కూడా విమర్శలు గుప్పించారు. అవి నిజంగా ప్రభుత్వ కార్యక్రమాలేనా? అనే సందేహం వెలిబుచ్చారు. దాని వల్ల కొందరు ఇష్టం ఉండీ, ఆ కార్యక్రమాల్లో పాల్గొనలేక పోయారు. మొత్తం మీద మన తెలుగు వారే ఆయా కార్యక్రమాలలో పాల్గొన కుండా నష్ట పోయారు.

ఐతే కొందరు ఇతర తెలుగు వారికి శ్రీ జగన్ బాబు గారంటే పడదు. అతని ధోరణి నచ్చదు. వారు బి.జె.పి. పార్టీలో ఉన్నా, శ్రీ జగన్ బాబు గారి నుండి దూరంగా ఉంటారు. కాని శ్రీ అశోక్ కంటే గారు అనుసంధాన కర్తగా ఉండి, పలు సామాజిక కార్యక్రమాలు F-TAM ద్వారా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఒక విధంగా శ్రీ జగన్ బాబు గారి ఒంటెద్దు పోకడలకు, దూకుడుకు కళ్లెం వేస్తూ, F-TAM మరియు బి.జె.పి. తెలుగు సెల్ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

ఒకే పార్టీలో ఉన్న ముంబయిలోని మన తెలుగు వారందరు ఐకమత్యంగా ఉంటే, కొన్ని కార్పొరేటర్ పదవులు, కొన్ని శాసన సభ్యుల పదవులు మన తెలుగు వారికి దక్కే అవకాశం ఉంది. ఇప్పుడు మహారాష్ట్రలో అధికారంలో ఉన్న ప్రభుత్వం, మన తెలుగు వారిని గుర్తించింది కాబట్టి మనందరం కలిసికట్టుగా ఉండి ప్రభుత్వం ద్వారా మరిన్ని సౌకర్యాలు మన తెలుగు వారికి కల్పించేలా కృషి చేయవలసి ఉంది. మహారాష్ట్రలో మన ఉనికికి తగ్గ ఫలితం దక్కే అవకాశం ఉంది. కావలసింది, మన లోని ఐక్యత మాత్రమే. వివిధ సంఘాల పదాధికారులు, వ్యక్తిగత అభిప్రాయభేదాలు, మన సహజ ఈర్ష్యాసూయలు, అహాలు అందరి బాగుకై, పక్కన పెట్ట వలసిన అవసరం ఉంది.

తెలుగు వారు తమ గత వైభవాన్ని పునర్నిర్మానం చేసుకొని మహారాష్ట్రలోని విశ్వవిద్యాలయాల్లో **"తెలుగు పీఠం"** నెలకొల్పడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ విషయంలో F-TAM గత సంవత్సరం గంజి జగన్ బాబు, అశోక్ కంటె, అంబల్ల జనార్దన్, ఇతర బృంద సభ్యులతో, అప్పటి మహారాష్ట్ర గవర్నర్, ప్రస్తుత దేశ ఉపాధ్యక్షులు శ్రీ సి.పి. రాధాకృష్ణన్ గారిని కలసి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దాని విషయమై, వారు ఆయా విశ్వవిద్యాలయాలకు ఉత్తరాలు రాశారు కూడా. ఇప్పుడు మన తెలుగు సంస్థలు కలిసికట్టుగా ఆ సమస్య పరిష్కారానికై మరింత కృషి చేసే అవసరం ఉంది. అలాగే రాజకీయంగా ఎద గవలసిన అగత్యం ఉంది. దానికి, మన నాయకులు, మన తెలుగు వారితో పాటు, ఇతర భాషల వారితో సఖ్యంగా ఉంటూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల్లో మన తెలుగువారి ఉనికికి గుర్తింపు పొందాలి. ఈ-జంట మరియు మహారాష్ట్ర రాష్ట్ర తెలుగు సాహిత్య అకాడెమి నిర్వహించే కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలి. మన ఓటు బ్యాంకు బలం నిరూపించాలి. అప్పుడే మనం ఆయా పార్టీల పెద్దల దృష్టిలో పడి, మనకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించే అవకాశం ఉంది. మన తెలుగు వారు, వివిధ పార్టీల ఝుం డాలను మోసే, **'కింగ్ మేకర్లు'** గానే ఉండకుండా 'కింగ్'లుగా మారే అవకాశం ఉంది. మొత్తం మీద ప్రస్తుతం మహారాష్ట్రలో మన తెలుగువారి దశ మెరుగు పడింది. మనం దిశ మార్చుకొని, ఐకమత్యంగా, విశాల భావాలతో "బహుజన హితాయ – బహు జన సుఖాయ" నానుడితో ముందుకు సాగా లి. మన తెలుగు వాడిని, వేడిని మహారాష్ట్ర దశదిశలా చాటాలి.

–డా. అంబల్ల జనార్దన్
8850349858



# ఛానల్ ఈజ్ అవర్స్



– పి.చంద్రశేఖర అజాద్
92465 73575

మా బృందం సమావేశం అయ్యాం. ప్రస్తుతం ముగ్గురం. 'విదూ','అన్య'లు. మేమంతా ఇప్పుడు సెవెన్త్ క్లాస్‌లో ఉన్నాం. విదూకి కంప్యూటర్, సెల్‌ఫోన్ ల గురించి మంచి అవగాహన ఉంది. వాడికి తెలిసినన్ని యాప్స్ పెద్దవారికి కూడా తెలియవు. సాయంకాలం పూట ఓ గంట షటిల్ బ్యాడ్మింటన్ ఆడుకుంటాం. ఇంట్లో 'చదువుకో, చదువుకో' అంటూ ఒకరి తర్వాత ఇంకొకరు వెంటబడుతుంటారు. ఏమాత్రం తీరిక దొరికినా లాప్‌టాపు, సెల్‌ఫోన్స్ లో సెర్చ్ చేస్తుంటాడు. మాకు రకరకాల ఆటల గురించి, సినిమాల గురించి చెబుతుంటాడు.

వాళ్ళ అమ్మానాన్నలు ఇద్దరూ ఐ.టి.ఎంప్లాయిస్. ఇంట్లో తాత, నానమ్మలు ఉంటారు. వారిద్దరికీ ఈ కంప్యూటర్ నాలెడ్జ్ లేదు. చివరికి క్యాబ్‌లు బుక్ చేయాలన్నా 'విదూ'నే వారికి కావాలి. అయినా 'చదువు చదువు' అని గోల పెడుతుంటారు. నేను మీ పనులు చేయను. చదువుకుంటాను అంటాడు. అప్పుడు బతిమాలుకుంటారు.

" మీరు నా గురించి వర్రీ అవ్వద్దు. నేను చదువుకుంటాను. మార్కులు తక్కువ వస్తే అడగండి. సెల్‌ఫోన్ గాని, లాప్‌టాప్ గాని నా చదువులో భాగం. ఓన్లీ స్టడీస్ అంటే కుదరదు. అమ్మా నాన్నలకు ఏం చెప్పుకుంటారో మీ ఇష్టం." అని చెప్పేశాడు.

తాత, నానమ్మలకు ఎవరి పనులు వారికున్నాయి. మధ్యలో నటిస్తుంటారు. అయినా డిస్ట్రబెన్స్ తప్పదు.

'అన్య' గురించి చెప్పాలి . తను ఇంగ్లీష్ పుస్తకాలు చదువుతుంది. ఆర్ట్ వేస్తుంది. పాటలు కూడా పాడుతుంది. చాలా పవర్‌ఫుల్. అవసరమైతే 'టీచ్' చేయగలదు. 'ప్రీచ్' చేయగలదు. బాల ఫెమినిస్ట్ కూడా. అయితే, మగపిల్లల మీద తిరగబడుతుంది గానీ, మా మీద కాదు. మా బృందంలో మరికొందరు వున్నారు. సమయం వచ్చినప్పుడు వారి గురించి పరిచయం చేస్తాను.

"మనం ఓ పిల్లల పత్రికను పెట్టాలి" అన్నాడు విదు.

"పత్రిక అంటే మాటలా!. అందుకు డబ్బులు కావాలి. కనీసం నలుగురు పని చేయాలి. ప్రింటింగ్ చేయడం అంటే కష్టం. అన్నిటికంటే ముందు రచనలు కావాలి" అన్నాను.

"మనం ప్రింట్ పత్రిక పెట్టమనటం లేదు. ఆన్‌లైన్ పత్రిక స్టార్ట్ చేద్దాం. అవన్నీ నేను చూసుకుంటాను మేంగో. ఎప్పటికప్పుడు అవన్నీ అప్‌లోడ్ చేస్తుంటాను. అదేం పెద్ద ఖర్చు కాదు. అయినా నా పాకెట్ మనీ ఉంది. మిగతా విషయాల గురించి ఆలోచించండి." అన్నాడు.

"ఇది బాగానే ఉంది. ఇప్పుడు అందరికీ వేగ్స్ ఉన్నాయి. మన వాయిస్‌ని వినిపించాలంటే మనకంటూ ఓ పత్రిక కావాలి. నేను బొమ్మలు వేస్తాను. కావాలంటే ఆడియో చేద్దాం. మన మీద వచ్చే విమర్శలకు ఆన్సర్ చెప్పాలి కదా!" అంది అన్య.

"రచనలదేముంది మేంగో. నువ్వున్నావు. ఎన్ని స్టోరీలయినా చెప్పగలవు. నావెల్స్ రాయగలవు, మాట్లాడగలవు. మన పిల్లల్ని అడిగితే ఎన్నయినా పంపుతారు. నువ్వే ఎడిటర్ వి" అన్నాడు విదూ.

" అవును మేంగో. కవిత్వం కావాలని అడిగితే వందల్లో వస్తాయి. అవన్నీ ఎడిట్ చేయలేక మనం చావాలి." అంది అన్య.





" ఇప్పటికే చాలా పత్రికలున్నాయి. మనం వాటిని ఉపయోగించుకుందాం. అందులో మన రచనలు ప్రింట్ చేయకపోతే అప్పుడు చూద్దాం" అన్నాను . ఇద్దరూ మాట్లాడలేదు.

"మీ ఇద్దరి ముఖాలు చూస్తుంటే యూట్యూబ్ ఛానల్ కూడా స్టార్ట్ చేద్దాం అన్నట్లుంది" అన్నాను.

"అవును. ఇప్పుడు వేలల్లో ఛానల్స్ ఉన్నాయి. మనకంటూ బృందం లేకుంటే, పత్రిక లేకుంటే, ఛానల్స్ లేకుంటే ఇప్పుడు మనల్ని ఎవరూ పట్టించుకోరు. పిల్లల కోసం, పిల్లలు నడిపేవని మనం ప్రోమోలు మొదలుపెడదాం" అంది అన్య.

అదండీ విషయం. ఫేస్‌బుక్‌ని, మెసేంజర్‌ని, ఇంకా ఆధునిక వేదికల్ని ఉపయోగించుకోవటం మాకూ తెలుసు. అంతేకాదు. షార్ట్ ఫిల్మ్‌లూ, ఫీచర్ ఫిల్ములూ కూడా ముందు ముందు మానుండి వస్తాయి.

బీ రెడీ!



# కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న

## 'బుధవారం బాద్షా' పోటీ ఫలితాలు

అడ్మిన్: రమాదేవి కులకర్ణి
8985613123

నిర్వహణ: శ్రీమతి సత్య నీలిమ



## నిన్ను నీవు తెలుసుకొనేటట్లు చేస్తాయి.

నెరవేరని ఆశలు వాస్తవం బోధిస్తాయి
నిన్ను నీవు తెలుసుకునే అవకాశం కల్పిస్తాయి
నీ తప్పులు నీవు తెలుసుకునే టట్లు చేస్తాయి
వాస్తవ దృశ్యాన్ని నీకు ఆవిష్కరింప జేస్తాయి.
నిరాశలో ముంచెత్తి క్రుంగదీస్తాయి
దిగులుతో మనసును వేదనకు గురిచేస్తాయి
నాకే ఎందుకని ప్రశ్న వేసుకోమంటాయి
పరిష్కార మార్గాలను వెతుక్కోమంటాయి.
తాహతుకు తగినవి కాదని చెప్తాయి
నీ తలకు మించి ఆశలు ఉండరాదని
ప్రతిభ కు తగ్గ లక్ష్యం ఎన్నుకోవాలని
నెరవేరాలంటే కృషి అవసరమని చెప్తాయి.
మునుపటికంటే బలంగా నిన్ను తయారు చేస్తాయి
లక్ష్యము మార్చుకునే సమయమని సూచిస్తాయి
నెరవేరని ఆశలే గుణపాఠం నేర్పుతాయి
అత్యాశ లు కూడదనే విషయము చెబుతాయి.

**–కానుకొలను వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు**

## ఆశల హరివిల్లు

ఆశ గా ఉంది అందుతుందో లేదో అని
అందని వన్నీ పుల్లన అని పెద్దలెప్పుడో సెలవిచ్చారు.
ఆశ నిరాశ లు
జీవితపు ఎత్తు పల్లాలు
ఆశ ఉండటం సహజం
నిరాశ కు గురి కావటం కూడా సహజమే కదా
మనిషన్నాక ఎన్నో ఆశలు
ఎన్నెన్నో అపేక్షలు
తీరినంత కాలం సంతోషం మనతోనే
ఆనందం మన వెంటే
ఒకటి తరువాత మరొకటి
ఆశలకు అంతేముంది
నిరాశలకు కొదవేముంది.
సాఫీ గా సాగిపోతే జీవితంలో మజా
ఏముంటుంది
అందుకే ఎగుడు దిగుడులు .
కొందరికి ఆశ బారెడు
స్థితి గతులు మూరెడు
ఆశ వుండని వారెవ్వరు
ఆశ ఆకాశంలోకి దృష్టి సారిస్తుంది.
ఆశ ఉండాలి ప్రతి ఒక్కరికీ తప్పకుండా
నెరవేరని ఆశ కాకుండా ఉంటే ఎంత
బావుంటుందో
అందుకే ఆశలకు వేద్దాం సంకెళ్ళు.
ఆశకు ఉండాలి హద్దు
ఉన్నదానితో తృప్తి పడితే
ఎంతో ముద్దు .

**–ఆలేటి పరంజ్యోతి , ఖమ్మం**

## మది గది చేసే అలజడి

చిన్నప్పుడు అనుకున్న వైద్యుడు లేదా ఒజ్జ కావాలని.!
కష్టపడి ఇష్టపడి నేర్చుకున్నది ఏమో దర్జీ పని.!
కానీ పెళ్లి అయినాక మారిపోవు అభిరుచులు కానీ.!
మరి నాకంటూ లేదుగా సమయము ఎందుకని.!
తెచ్చుకున్నా మంచి పేరు ఆశలన్నీ చంపుకొని.!
అర్థం చేసుకొనే భర్త దొరికితే ఆనందమని.!
భావించా ఆసంసారం అనేది భూతలస్వర్గం అవుతుందని.!
తిన్నా తినకున్నా పూరిగుడిసె అయినా అంతఃపురమే అని.!
తలచి వలచి మురిశా పతియే ప్రత్యక్షదైవమని.!.
ఎంత చేసినా పెళ్లయ్యాక పిల్లలు మారిపోయారని.!
వారి నుండి యేసేవలు ఆశించకుండా ఉండాలని.!
జాగ్రత్తగా మన భుజాన్ని మనమే తట్టుకుని నిలబడాలని.!
అయినోళ్లే గీస్తున్న విషవలయం
నుండి బయటపడాలని.!
తెలుసుకున్నాను పరిస్థితి బట్టి కలుపుకుంటూ
పోవాలని.!

**–యలమర్తి మంజుల, విశాఖపట్నం**

## ఆశల దారిలో... అలుపెరుగని పయనం

ప్రతి స్వప్నం ఒక అందమైన కాంతి రేఖ
కానీ వాస్తవం తాకితే కరిగిపోయే నీటి బుడగ.
గుండె గూటిలో పెంచుకున్న కోటి ఆశలు
గమ్యం చేరలేక రాలిపోయిన పూల రేకులు.
కళ్ళ ముందే కదిలే రంగుల లోకమెంతో దూరం
అందని తీరం కోసం అలుపెరుగని ఈ పయనం.
రాసిన ప్రతి అక్షరం ఒక తీరని కోరికైతే
పలికే ప్రతి మాట ఒక మూగ వేదనై మిగిలె.
చిగురించిన ఆశకు కాలం వేసిన ఉరితాడు
మదిలోని మౌనానికి భాష లేని ఈ నాడు.
మట్టిలో కలిసిన విత్తనం మౌనంగా ఏడుస్తున్నా
లోలోపల మాత్రం మరో మొలక కోసం తపిస్తోంది.
అడియాశల శిథిలాలపై నిలబడి నిట్టూర్పుకు
మరలి రాని గతం కోసం కన్నీటిని కార్చకు.
గమ్యం చేరని అలలు సముద్రాన్ని వీడవు కదా
నెరవేరని ఆశలు నీ గమనాన్ని ఆపవు కదా.
కన్నీటి సంద్రాన ఆశల నావ మునిగినా
ఆత్మవిశ్వాసపు తెడ్డుతో ఒడ్డును చేరుకో.
నేడు రాలిన ప్రతి ఆశ ఒక గొప్ప పాఠమైతే
రేపు పుట్టే ప్రతి ఆలోచన నీ గెలుపుకు సంకేతం.

**–టి.మహేష్ గౌడ్**
**నాగర్ కర్నూల్**



-డా॥రావి రంగారావు
9247581825

ఫేస్ బుక్ "అమరావతి సాహితీ మిత్రులు" గ్రూపులో 2024 జనవరి నుండి డా. రావి రంగారావు "వారం వారం సాహిత్యం వర్క్ షాపులు" నిరంతరాయంగా నిర్వహిస్తున్న క్రమంలో

"ఈ వారం కథల వర్క్ షాపు"లో ఎంపికైన శ్రీనివాస శాస్త్రి కథ చదవండి.

-సంపాదకులు



# మార్పు

(కథ)

"అనవసరంగా ఆ రవికృష్ణ దగ్గరకు వెళ్ళాను, మా అబ్బాయిని ఫార్మసీ గ్రూప్ లోనే చేరిస్తే సరిపోయేది"

అని ఇప్పటికి ఎన్నోసార్లు అనుకున్నాడు మూర్తి. తన చిన్న నాటి స్నేహితుడు 'రవికృష్ణ' చదువుల్లో బాగా రాణించి ఇప్పుడు ప్రభుత్వం లో పెద్ద పోస్ట్ లో ఉన్నాడు.

వాడు యూనివర్సిటీలో ఒక్క మాట చెప్తే తన కొడుక్కి "కంప్యూటర్ సైన్స్" లో సీటు వస్తుందని అతని వద్దకు వెళ్ళాడు.

"స్నేహితునిగా నువ్వు ఎన్నిసార్లు అయినా వచ్చి నన్ను కలువు మూర్తీ. సిఫారసులు మాత్రం నేను చేయ లేను, ప్లీజ్" అని గుమాస్తాకి చెప్పి కాఫీ తాగించి పంపాడు రవికృష్ణ.

మొన్న మా ఫ్రెండ్ 'నరసింహ' కూడా పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి స్నేహితులతో కలిసి ఆహ్వానించడానికి వెళ్తే "నాకు కుదరదు, ఏమీ అనుకో వద్దు ఫ్రెండ్స్" అని నిర్దాక్షిణ్యంగా చెప్పి పంపించే శాడట..

చిన్నప్పుడు మేము ఇద్దరం కలిసి తిరిగాము. మా ఊళ్లో కాలువల్లో ఈతలు, చెట్లపై కోతి కొమ్మచ్చులు లాటి ఆటలతో, పల్లెటూరి జీవితాన్ని కలిసి ఆస్వాదించాము.

డబ్బు, హోదా ఒక మనిషిని ఇంతగా మార్చేస్తాయా! అనుకున్నాడు మూర్తి.

×××××××

ఇంత పొద్దున్నే కారు దిగి తన ఇంటి వైపు వస్తున్నది ఎవరా? అని గేట్ వైపు చూసాడు మూర్తి. లోపలికి వస్తున్న'రవికృష్ణ' ని చూసి ఆశ్చర్యపోయాడు.

"నీతో అర్జంట్ పని ఉండి వచ్చాను మూర్తీ, నీవు కాదన కూడదు" అన్నాడు. బాగా కంగారుపడుతున్నాడు..

"మా అబ్బాయి పొద్దున్నే బైక్ నేర్చుకుంటూ కిందపడ్డాడు. రక్తం చాలా పోయింది. అర్జెంటుగా బ్లడ్ ఎక్కించాలి" అన్నారు..

"'బి నెగటివ్' గ్రూపు తక్కువ మందికి ఉంటుంది కదా. ఈ ఊళ్ళో ఇప్పటికిప్పుడు దొరకాలంటే చాలా కష్టం అట. హాస్పిటల్ వాళ్ళు ఇచ్చిన "యాక్టివ్ డోనర్స్" లిస్ట్ లో నీ పేరు మొదట్లో ఉ ంది.

అంతే. ఇంక ఏమీ ఆలోచించకుండా నీ దగ్గరికి వచ్చా.

దయచేసి ఈ సహాయం చేసి పెట్టు" అని రెండు చేతులు పట్టుకున్నాడు రవి.

"భలే వాడివి రవీ! నువ్వేమీ కంగారు పడకు! బాబుకి ఏమీ అవదులే, పద హాస్పిటల్ కి" అంటూ రవికృష్ణతో బయలు దేరాడు మూర్తి.

మూర్తి ప్రతి ఆగస్టు పదిహేనుకో లేక వేరే సందర్భాల్లోనో 'బ్లడ్ డొనేట్' చేయడం, ఇతరులతో చేయించడం అలవాటుగా పెట్టుకున్నాడు.

దీని వల్ల రక్తం ఇచ్చేవారికి నష్టమేమీ ఉండదు. రక్తం అవసరమైన వారికి మాత్రం అది ప్రాణం పోస్తుంది. ఇదే మనకు చేతనైన ప్రజాసేవ.. అని అందరికీ చెప్తూ ఉంటాడు మూర్తి.

××××××

మూర్తి వాళ్ళ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈ సారి చాలా బాగా జరిగింది.. ఇప్పటి వరకూ ఎప్పుడూ రాని, మరియు ప్రభుత్వంలో పెద్ద పోస్ట్ లో ఉన్న 'రవికృష్ణ' కూడా 'నరసింహ' కి ఫోన్ చేసి "వెన్యూ ఎక్కడ" అని అడిగి మరీ వచ్చి ఆక్టివ్ గా పాల్గొన్నాడు. అందరితో కలివిడిగా ఉంటూ చిన్నప్పటి విషయాలు చాలా గుర్తుకు తెచ్చుకుంటూ ఎంతో ఆనందం గా గడిపాడు.

"తమ తమ మూలాలు మరవకుండా బాల్య స్నేహితులం అందరం సంవత్సరానికి ఒకరోజు ఇలా కలవడం ఎంతో బాగుంది.

ఎక్కడెక్కడ ఏ ఉద్యోగాల్లో ఉన్నా, పెద్దా చిన్నా... అనే తేడా లేకుండా మనం చిన్న పిల్లల్లా మారేది బాల్య స్నేహితుల వద్దనే"అని అందరూ అనుకున్నారు.

పార్టీలో సంతోషంగా గడిపిన 'మూర్తి' కూడా హ్యాపీగా ఇంటికి వచ్చాడు.

××××××

మూర్తి కొడుకు ఎదురు వచ్చి , "నాన్నా! నీ కోసమే ఎదురు చూస్తున్నా. నీకు ఒక గుడ్ న్యూస్. సడన్ గా ఏమైందో తెలీదు, మా యూనివర్సిటీ వాళ్ళు నన్ను ఫార్మసీ నుండి కంప్యూటర్ గ్రూప్ లోకి 'స్లయిడింగ్' చేశారు'' అని లెటర్ని చూపాడు.వాడి మొహంలో వెయ్యి సూర్యుల కాంతి ఒక్కసారిగా వెలుగుతూ ఉంటే చూసి ఎంతో సంతోషించాడు మూర్తి.

**తమ తమ మూలాలు మరవకుండా బాల్య స్నేహి తులం అందరం సంవత్సరానికి ఒకరోజు ఇలా కలవడం ఎంతో బాగుంది.**



-శ్రీనివాస శాస్త్రి,
98668 98477

## అతను కవి

బందారంలో విరిసి
సిద్దిపేటలో మెరిసి
ఢిల్లీలో కురిసిన కుంభవృష్టి.
సాహిత్యపు సద్దిమూట
బందారం ఊర్లో పొద్దటిపూట
తూర్పున తీర్చిన దిద్దిన తోట.
బందారం మనకిచ్చిన బంగారం
సిద్దిపేటలో పెరిగిన అనురాగం
దేశ రాజధానిలో పేలిన అంగారం.
చెరగని మట్టి ముద్ర .
రెప్ప మూయని నిద్ర.
కవిత్వ మంతా రుద్ర.
తెలంగాణ భాషకు తలమానికం
తెలంగాణ కవులకు పానకం
తెలంగాణ ప్రజల్లో పూనకం.
తెలంగాణ ఉద్యమానికి సాలు పోసిన కవి
తెలంగాణ సాహిత్యానికి మేలు చేసిన కవి
తెలంగాణ రాష్ట్రావశ్యకానికి ముందు
కాలు పెట్టిన కవి.
నాగటితరం నవలా నాయకుడు బాసిరెడ్డి
మా ముందుతరం కవితండ్రి పేరు బాల సిద్ధారెడ్డి
మాతరం అతనే కవి నందిని సిధారెడ్డి.
(2025 సంవత్సరానికి కేంద్ర సాహిత్య అవార్డు వచ్చిన సందర్భంగా వార్తాపత్రికల్లో వచ్చిన న్యూస్ చూసి)

-కందుకూరి శ్రీరాములు, 9440119245



తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ ప్రతి వారం 'జూమ్'లో నిర్వహిస్తున్న "సోమవారం కవిసమ్మేళనం - కవివారం"లో కవులు పాల్గొని చదివిన కొన్నికవితలను నేటినిజం పాఠకుల కోసం..

నిర్వహణ -కందుకూరి శ్రీరాములు -బెల్లంకొండ సంపత్ కుమార్ -సంపాదకులు

## పాలలో పాల శాతం ఎంత !

పాలు తాగాలా తాగ కూడదా మరి
పాలుపోవడం లేదు
ఉదయం పాలతో ప్రారంభించే జీవన చక్రం కదా మనది
ఇప్పుడు కల్తీ పాలట కాటువేయబోతున్నాయి
పాలు తాగటం కన్నా నీళ్ల తాగటం మేలు.
పాల వ్యాపారం ముందు
మనిషి ప్రాణం ఓ లెక్క!
ఇగ నమ్మరాదు
పాలలోంచి వచ్చే వెన్న నెయ్యి కూడ విషతుల్యమే.
డాక్టర్ ఉవాచ్చ
మీకు జ్వరమా !
ఈ గోళీ వేసుకోని గ్లాసెడు పాలు తాగండి
వెంటనే జ్వరం తగ్గిపోతుంది.
అయ్యో! పోయేది జ్వరం కాదు
మనిషి ప్రాణమే
పాలు అభాసుపాలు.
దైవమా
పాలు మా సంపూర్ణ ఆహారం కదా
పాలను నువ్వు కాపాడరాదా
హతవిధి- నీ లడ్డే కల్తీ అయింది కదా.
పాలలో పాల శాతం ఎంత
పాలలో పాల శాతం సున్న
కల్తీ వంద శాతం.

- కందాళై రాఘవాచార్య
8790593638

## శివయ్య ఆజ్ఞ

శివయ్య ఆజ్ఞ ఇస్తే..
గూట్లో గువ్వ చిటుక్కున ఎగిరి పోవుడే!
క్షణం ముందు కళ్లెదుట ఉన్నది
కాల గర్భంలో కలిసి పోతుంది..
నీది నాది అనుడే కానీ ఏది మనది కాదు..
అయినా మాయ వీడదు!
ఆశల అగాధంలో కూరుకుని..
ఇంకేదో ఆశిస్తూ మట్టిలో కలిసి పోతాము..
ఆత్మ పరమాత్మ సంబంధం తెలుసుకోలేక..
అజ్ఞానమే వేదిక చేసుకుని ..
దేని కోసం తపన!
నిన్న నీవు పోతే..రేపటి దినం నాది..
అయినా ఉపశమనం కలగక ..
దుఃఖపు వాకిళ్ళలో ఎదురు చూపులు.
జరగని దానికోసం తపన!
శివయ్య దయ చూపితే..
అంత శివోహం!

- లక్ష్మీ మదన్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1761వ రోజు 'ఆశాభోస్లే' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'ఆశాభోస్లే' అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం. . -సంపాదకులు

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం**
అడ్మిన్ & ఏకాంశ కవిత్వ నిర్వహణ:
-డా॥రాయారావు సూర్యప్రకాశ్‌రావు,9441046839



## స్వరయాత్ర

ఓ.. ఆశా?
నీ స్వరం యుగాలకే ఆదర్శం
నీ గానం సంగీతానికి చిరస్మరణం.
సప్తస్వరాల సిరుల్ని తళుకులా తిప్పి
సంగీత గగనంలో చుక్కలా మెరిసిన వెలుగు
పాటలోని ప్రతి అక్షరంలో ప్రాణం నింపి
పలుకుల్ని పల్లవిలా పూయించిన శిల్పి.
వయసు గీతల్ని దాటిన స్వరయాత్ర
కాలాన్ని కూడా కట్టిపడేసిన గానం
ఓసారి మధురంగా
ఓసారి చిలిపిగా
మనసుని మాయ చేసే మృదుస్వర జాలం.
ఓ.. ఆశా?
నీ స్వరం యుగాలకే ఆదర్శం.
సినిమా తెరలపై భావాల వెల్లువ
ఆమె గాత్రంలోనే జీవం పొందింది
పాట కేవలం శబ్దం కాదని
అది ఒక భావ సముద్రమని చూపించింది.
ఆమె స్వరం వింటే కాలమే ఆగిపోతుంది
గుండె కూడా ఒక తాళంలో తేలిపోతుంది
అది గానం కాదు
ఒక మధురానుభూతి
మనసు మల్లెలు పరిమళించే సంగీత స్మృతి.
ఓ.. ఆశా?
నీ స్వరం యుగాలకే ఆదర్శం.
ఇంకా..
పాత రేడియోలో మోగిన ఓ జ్ఞాపకం
చిన్ననాటి నవ్వుల్ని మళ్లీ మేల్కొలిపే మాధుర్యం
పల్లెటూరి పొలాల గాలిలోనూ
పట్టణ వీధుల హడావుడిలోనూ
ఆమె స్వరం ఒకేలా మమకారం పంచుతుంది.
ఒక పాటలో ప్రేమను పూయించి
మరో పాటలో బాధను గాలిలో కలిపి
మాటలకందని భావాల్ని
స్వరదారుల్లో జారవిడిచే కోకిల
ఓ ఆశా?
నీ స్వరం యుగాలకే ఆదర్శం.
సమయం మారినా తరాలు మారినా
ఆమె గాత్రం మాత్రం మారని గంగలా ప్రవహిస్తుంది
చిరునవ్వుల మధ్యన చినుకుల మధ్యన
మనసు తడిపే ఓ చిరకాల జలధి
అది కేవలం గానం కాదు
మనసుకు
మౌనంగా చెప్పే కథ
ఓ స్వరం
ఎలా జీవితం అవుతుందో
ప్రపంచానికి నేర్పిన
ఓ సంగీత ప్రయాణం
స్వరాల్లో చెరగని రంగులేసిన
గానకోకిల ఆశాభోస్లే.
ఓ.. ఆశా?
నీ స్వరం యుగాలకే ఆదర్శం
ఓ ఆశా?
నీ స్వరం యుగాలకే ఆదర్శం..

-శ్రీలత రమేశ్ గోస్కుల

## మధుర గాయని

పాటల కలికి తురాయి
గజల్ గీతాల గీటురాయి
క్లాసికల్ పాటలు మత్తెక్కించాయి
పాప్ సంగీతాలు ఉర్రూతలూగాయి
ఫోక్ గేయాలు పొలిమేర దాటాయి
మనసులు దోచే మధుర గాయని.
మహారాష్ట్రలో జన్మించి
మంగేష్కర్ వంశంలో పెరిగి
మమతల సోదరి లతతో కలసి
మధురగాయనిగా పేరు పొందింది.
నాయర్ ప్రోత్సాహం
బర్మన్ తో వివాహం
కలయికతో సంగీత సామ్రాజ్యం
గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధన.
దం మారో దం మరువని భారతం
చురాలియే హాయ్ తుమ్మనే మధుర గీతం
ఏ మేరె దిల్ అంటూ మనసు దోచే గానం
రంగీలా రే అనే గీతాలతో అలరారించిన ఆశబోంస్లే.
ప్రత్యేక గుర్తింపు పొందిన మధుర గాయని
ప్రపంచ ప్రజల మనసు దోచిన విదుషీమణి
ప్రతిష్ఠాత్మక అవార్డులు పొందిన మధురగాయని
గగనములో తారగా నిలిచిన మరో మధుర గాయని.

-గుండవరం కొండల్ రావు

## సంగీత సామ్రాజ్ఞి

మరాఠా సాంగ్లీలో జననం
సంగీత సామ్రాజ్యాన్ని ఏలి
పన్నెండు వేలకు పైగా
20 భాషల్లో పాడిన గాయకురాలు.
కాబరే పాటలతో కబాడీ ఆడి
పాప్ పాటలతో పేరు తెచ్చుకుంది.
క్లాసికల్ అయినా ఫోక్ పాటలైనా
ప్రేక్షకుల మనసు దోచుకున్నది.
లెక్కలేనన్ని ప్రతిష్ఠాత్మక
పురస్కారాలతో సన్మానం
పద్మవిభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే
మహారాష్ట్ర భూషణ్, బంగా బిభూషణ్
పొందిన సంగీత సామ్రాజ్ఞి.
సినీ ప్రపంచంలో వెలుగు
వెలిగిన మహాజ్యోతి
తరాలు మారినా తన గురించి
మాట్లాడుకునే సంగీత వాహిని.

-నగునూరి రాజన్న

## దివి నుండి భువికి

అది ఒక ప్రవాహం
దానికి అడ్డు కట్టలేదు
గుండెలను చీల్చుకొని
గొంతులోంచి వచ్చే
శబ్ద తరంగాల స్వేచ్ఛామృత ఝరి
దేశమంతా వ్యాపించిన సంగీత లహరి.
ఆశ పాడిందంటే
యువకులకు ఉత్సాహం
దమ్ మేర దమ్ ఆగని గమ్
చురాలియాహై దిల్ నే అని
అన్ని భాషల మనసులను
దోచుకున్నకోకిల.
వారి వంశంలో అన్నీ కోకిలలే
అక్క ప్రపంచాన్ని మెప్పిస్తే
చెల్లెలు ప్రతి ఒక్కరి మనసులను దోచింది
ఇద్దరు కలిసి సంగీత సామ్రాజ్యాన్ని
ఏలారు
పాట పూరికే రాదు బయటికి
ఎన్ని నరాలనో తెంపుకోవాలి
ఎన్ని కండరాలనో సాగదీయాలి
అప్పుడు గాని
గుండె గొంతులోంచి రాగం రాదు.
భగవంతుడి వరప్రసాదం
మీరు భారతావనికి
దేవుడిచ్చిన గానం మీది
ఇక్కడ చాలని అక్కడికి చేరిపోయారు
తుంబుర నారదులను జయించాలని.

-కందుకూరి మనోహర్

## దివ్యజ్యోతి

ఆమె మంగేష్కర్ వంశపు
జాతిగులాబీ
లతామంగేష్కర్ చెల్లెలు
ప్రఖ్యాత సంగీత దర్శకుడు బర్మన్
భార్య
పన్నెండు వేలకు పైగా
తన గానామృతంతో ఓలలాడించిన
గాయనీమణి
దివ్యజ్యోతిగా సినీ ప్రపంచము నేలిన
సంగీత సామ్రాజ్ఞి
అక్క లత ప్రపంచాన్ని మెప్పిస్తే
చెల్లెలు తన గానంతో
అందరి మనసులను దోచారు
ఇద్దరూ కలసి సంగీత రసాస్వాదనతో
అందరినీ మైమరపించారు
భగవంతుని వరప్రసాదం
భారతావని ఆణిముత్యాలు
భారతమాత ముద్దు బిడ్డలు.

-ఆర్. రమాదేవి

## కోకిల స్వరం

మహారాష్ట్రలో జన్మించి
గాయనిగా 1943లో మొదలైన
ఆమె ప్రస్థానానికి 60 ఏళ్లు
వేయికి పైగా పాటలు
ప్రసిద్ధ గాయని లతా మంగేష్కర్
సోదరి
నిండు జీవితం అనుభవించి
క్యాన్సర్ తో మరణం
అందుకున్న పురస్కారాలు ఎన్నో
ఆమె గాత్రానికి
విలువైన మణిహారాలు
ఆమె స్వరానికి మేలిమి ఆభరణాలు
సినిమా సంగీతం
పాప్ సంగీతం
గజళ్లు, భజన పాటలు
భారతీయ సంప్రదాయ సంగీతం
జానపదాలు
ఖవ్వాలి లాంటి
ఎన్నో ప్రక్రియలలో సిద్ధహస్తురాలు
వివిధ భాషలలో పన్నెండు వేల
ఐదు వందలకు పైగా పాటలకు
గాత్రం అందించిన ఘనత ఆమెది
తండ్రి నుండి సంక్రమించిన
సంగీత పరిజ్ఞానం
తండ్రి పండిట్ దీనానాథ్ మంగేష్కర్
మరాఠీ సంగీత రంగస్థలంపై నటుడే
గాక
శాస్త్రీయ గాయకుడు కూడా
తొమ్మిదేళ్ల ప్రాయంలోనే తండ్రి
మరణం
బతుకు దెరువు కోసం
ఎంచుకున్న వృత్తి పాట
ఆమె ప్రత్యక్షంగా కనిపించకపోయినా
ఆమె పాటలతో
ఎప్పటికీ చిరస్మరణీయం.

-నాగిరెడ్డి అరుణ జ్యోతి

## పేరున్న చిత్ర గాయని

ఆశా భోస్లే హిందీ గానాలు!
జనాలు పేట్రేగి వినడాలు!
పాడారెన్నో హిందీ పాటలు!
పలికారెన్నో గజల్స్ వందలు!
సాగించారెన్నో ఖవ్వాలీలు!
భజన లెన్నో గానం చేశారు!
పాప్ సాంగ్స్ లో దిట్టాయే!
ఇరవై భాషల్లో పాడిన ఈమె
తొమ్మిదేళ్లకే పాటల వేదిక ఎక్కారు!
తండ్రి మరణించిన తర్వాత
తనదైన రీతిలో గానం!
నటిగా రాణింపు ఒక సినిమాలో!
బర్మన్ అర్థాంగి!
ఈమె గొంతుకు కోకిల తలవంచింది!
గిన్నిస్ బుక్ లో ఎక్కింది ఈమె!
పద్మ విభూషణ్ అయ్యిందీమే!
యూట్యూబ్ ఛానల్ ఆరంభం!
మహారాష్ట్రలో మంగేష్కర్ల వంశం
సోదరి లతా మంగేష్కర్ తో పాడి
ఎందరివో మన్ననలందారు!
దివికేగారు తొంబై రెండో ఏట!
ఆశా అమర్రహే స్వర్గ్ మే!!.

-కోలా సత్యనారాయణ

# తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవాలి



సీనియర్ జర్నలిస్టు ఎస్.వెంకటనారాయణకు జీవన సాఫల్య సాధన పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న అతిథులు

ఆధారాల పునాదిగా, సమాజ శ్రేయస్సు లక్ష్యంగా వార్తల రిపోర్టింగ్ వ్యవస్థ నడవాలని ఇండియా టుడే మాజీ సీనియర్ ఎడిటర్ ఎస్. వెంకట నారాయణ అన్నారు. తెలంగాణ అస్తిత్వ వేదిక ఆవిర్భావ సమావేశం ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. శ్రీధర్‌దేశ్ పాండే రాసిన 'మరో శ్రీకృష్ణ కమిటీ నివేదిక- ఘోష్ కమిషన్ నివేదికపై విశ్లేషణ', 'తెలంగాణ అస్తిత్వం' వ్యాస సంకలనాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్.వెంకటనారాయణకు జీవన సాఫల్య సాధన పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం ఎస్. వెంకట నారాయణ మాట్లాడుతూ తాను ఏ ప్రాంతంలో నివసించినా తన అస్తిత్వం తెలంగాణతోనే ముడిపడుందన్నారు. తెలంగాణ అస్తిత్వ వేదిక చైర్మన్ వి. ప్రకాశ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతితో పాటు ప్రకృతి వనరులను, పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా తమ వేదిక పనిచేస్తుందన్నారు. కేసీఆర్ పాలనలోనూ తెలంగాణ అస్తిత్వానికి కొంత నష్టం జరిగిందని, ఏళ్లనాటి గుట్టలు విధ్వంసమయ్యాయని తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ లౌకిక దృక్కోణంతో సాగిన ద్రావిడ ఉద్యమం స్థాయిలో తెలంగాణ అస్తిత్వ పోరాటాన్ని నిలబెట్టేందుకు ఈ వేదిక కృషి చేయాలన్నారు. హెచ్‌సీయూ ప్రొ. రాఘవరెడ్డి మాట్లాడుతూ జస్టిస్ వీసీ ఘోష్ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇచ్చిన నివేదికలోని లోపాలను శ్రీధర్‌దేశ్ పాండే పుస్తకంలో సాక్ష్యాలతో సహా కళ్లకు కట్టారన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు టంకశాల అశోక్, అల్లం నారాయణ, దేవులపల్లి అమర్, కె.శ్రీనివాసరెడ్డి, మాజీ సీపీఆర్వో వనం జ్వాలా నరసింహా రావు, తెలంగాణ అస్తిత్వ వేదిక కన్వీనర్ పిట్టల రవీందర్, కో ఆర్డినేటర్ శ్రీధర్‌దేశ్ పాండే, ప్రొ. సీతారామారావు, తెలంగాణ బీసీ కమిషన్ తొలి అధ్యక్షుడు బీఎస్. రాములు, గాయకుడు మిట్టపల్లి సురేందర్ , కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అటక మీద దొరికిన అద్భుతం

అటకం మీద దుమ్ము పట్టిన ఆ పాత డబ్బాలో
ఇప్పటికీ పదిలంగానే ఉన్నాయి,
నేను దాచుకున్న నెమలి ఈకల కలలు,
అమ్మ కట్టిన పాత చీర ఉయ్యాల ఊపులో,
ఇప్పటికీ వినిపిస్తూనే ఉంది,
నా చిన్ననాటి నిశ్చింత నిద్రహాయి,
దుమ్మురేగిన జ్ఞాపకాల పొరల కింద,
ఒక చిరిగిన కాగితం,
కాలం మరచిపోయిన
సంతకంలా నిశ్శబ్దంగా ఉంది, తెరవగానే
అక్షరాలు ప్రాణం పోసుకుని
గదినిండా పరుచుకున్నాయి,
అందులో నిన్నటి తడి ఉంది,
అటక మీద పాత సామాన్లు కాదు,
నా బాల్యపు అమాయకత్వం దాగి ఉంది,
నాన్న రాసిన మొదటి అక్షరం,
అమ్మ దాచిన రూపాయి చెక్క,
ఇప్పుడు అక్షరాలై నాతో మాట్లాడుతున్నాయి,
లోకం వేగంగా పరిగెడుతోంది కానీ,
ఈ పాత కాగితం దగ్గర కాలం ఆగిపోయింది.



-వేముల స్వప్న
8639145403

# బయటపడిన నిజం

(కథ)



సుందరవనంలో కేసరి అనే సింహం ఉండేది. దానికి నమ్మిన బంటు నక్క. ఒకసారి సింహం అన్ని జంతువులకు పరుగు పందెం పెట్టింది . అక్కడికి అన్నీ జంతువులు ఆ పరుగు పందెంలో పాల్గొనుటకు వచ్చాయి.

ఆ పోటీలో పాల్గొనడానికి ఒక జింక కూడా వచ్చింది. ఆ జింకకు దాహమై అక్కడ దగ్గర్లో ఉన్న కొలనుకు వెళ్లి నీటిని త్రాగి వచ్చింది. తర్వాత అది అస్వస్థతకు గురి అయింది. అప్పుడు అక్కడే ఉన్న ఎలుగుబంటి దానికి వెంటనే వైద్యం చేసి" మృగరాజా! ఈ జింక కాలుష్యపు నీటిని త్రాగి అస్వస్థతకు గురైంది "అని అంది.

అప్పుడు సింహం " నా ఏలుబడిలో కాలుష్యపు కొలను ఎక్కడ ఉంది?ఆ సంగతే నాకు తెలియదే!" అని అంది. వెంటనే అక్కడ ఉన్న కుందేలు " మృగరాజా! అదిగో ఈ దగ్గరలోనే ఒక కొలను ఉంది. అది పరిశుభ్రమైన కొలనే! కానీ ఈ నక్క, తోడేలు కలిసి అక్కడికి నిన్ననే వచ్చి ఆకులు, అలములతో ఆడి దాన్ని అపరిశుభ్రం చేశాయి. కావాలంటే మీరు వాటిని పిలిచి అడగండి. మీకు నిజం తెలుస్తుంది " అని అంది.

వెంటనే సింహం ఒక కాకితో నక్కను, తోడేలును పిలిపించింది. నక్క వెంటనే సింహంతో "మృగరాజా! ఈ కుందేలు అన్ని అబద్ధాలు చెబు తున్నది. నేను ,నా నేస్తం తోడేలు నిన్న ఈ కొలను వైపు రానేలేదు"అని అబద్ధాలు చెప్పింది.

అప్పుడు కుందేలు" మృగ రాజా! ఈ నక్కనే అబద్ధం చెబుతున్నది. ఇది వట్టి అబద్ధాల కోరు. మీకు నిజం తెలియాలంటే ఆ కొలను ఒడ్డున గల చెట్టు రంధ్రంలో గల రామ చిలుకను పిలిపించి అడగండి . మీకు అసలు సంగతి తెలుస్తుంది" అని అంది.

అది విన్న నక్క తన తప్పు బయటపడుతుందని భావించి " మృగరాజా! ఈ కుందేలు చిలుకకు అలా చెప్పమని నిన్ననే చెప్పింది" అని అంది. " ఔను మృగరాజా "అంది తోడేలు.

అది విన్న కుందేలు " మృగరాజా! నేను ఒకవేళ అలా చెప్పమని ఈ చిలుకకు చెబితే ఆ చెట్టు పైన ఉన్న ఇతర పక్షులను గానీ లేదా అక్కడే నివాసం ఉన్న మరే జంతువునన్న గానీ అడగండి. మీకు నిజం తెలుస్తుంది" అని అంది.

వెంటనే సింహం ఆ చెట్టు పైన ఉన్న ఒక పావురాన్ని కాకితో పిలిపించింది. ఆ పావురం నిన్న నక్క ,తోడేలు ఆ కొలనును అపరిశుభ్రం చేశాయని, తాను స్వయంగా చూశానని చెప్పిం ది. అప్పుడు సింహం నక్కతో " ఓ జిత్తులమారీ! మొదట నీవు ఇక్కడికి రానే లేదని అన్నావు. ఆ తర్వాత నిన్న నీవు ఇక్కడికి వచ్చినట్లు నీవే ఒప్పు కున్నావు. అందువల్ల నీవు అబద్దాలు ఆడినట్లు స్పష్టం అయింది.

నిన్న నీవు తోడేలుతో కలిసి ఆ కొలనులో దిగి ఆకులు, అలములతో దాన్ని కాలుష్యం చేశావని స్పష్టం అయింది. నీవు ,తోడేలు కలిసి రేపట్లోగా దానిని పరిశుభ్రంగా చేయండి. లేకుంటే మీకు శిక్ష తప్పదు "అని అంది.

అది విన్న నక్క,తోడేలు భయపడి " మన్నించండి మృగరాజా! అలాగే చేస్తాం. మా తప్పును ఒప్పుకుంటున్నాం " అని అవి తమ తప్పును అంగీకరించాయి. అందుకే పిల్లలూ! నిజం నిప్పులాంటిది. అది ఎప్పటికైనా బయటపడుతుంది.

-సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
9908554535



# 'చెదరని బంధం' నవల ఆవిష్కరణ



పుస్తకావిష్కరణలో అతిథులు

హైదరాబాద్, ఏప్రిల్ 22: తెలంగాణ సాహిత్య అకాడమీ నిరంతరం నిర్వహిస్తున్న సాహిత్య వారం కార్యక్రమంలో భాగంగా రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కమలేకర్ నాగేశ్వరరావు రచించిన **'చెదరని బంధం'** పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి అధ్యక్షత వహించారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ద్వేషాలు కోపాలు లేకుండా సాగిపోయిన నవలగా ఇది గుర్తింపబడుతుందని, కథపరంగా అద్భుతంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత రూపుకుమార్, డబ్బీకార్, రశీర్ ప్రతాప్, విజయ కుమార్, పెబ్బేటి మల్లికార్జున్, దేవేంద్ర చారి, అనిత, రచయిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పండిత, స్ఫూర్తి పురస్కారాలు అందజేత



'స్మారక పండిత పురస్కారాన్ని' చిలకపాటి విజయరాఘవాచార్యకు, 'స్ఫూర్తి పురస్కారాన్ని' అవుసుల భానుప్రకాశ్‌కు అందజేసిన రామానుజ జీయర్ స్వామి, డా॥ కె.వి.రమణాచారి.

హైదరాబాద్, ఏప్రిల్ 22: సంస్కృత కృతులకు తెలుగులో వ్యాఖ్యాన గ్రంథాలను రచించిన కె.వి.రాఘవాచార్య చిరస్మరణీయులని పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి అన్నారు. సాధన స్రవంతి, తిరుమల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సుల్తాన్ బజార్‌లో గల శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆడిటోరియంలో పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం జరిగింది. విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ కె.వి.రమణాచారి తండ్రి గారైన ఉభయ వేదాంత ప్రచారకులు, బహుభాషా కోవిదులు కె.వి.రాఘవాచార్య పేరిట నెలకొల్పిన స్మారక పండిత పురస్కారాన్ని హిందూ ధర్మప్రచార పూర్వ కార్యదర్శి చిలకపాటి విజయరాఘవాచార్యకు ప్రదానం చేసి సత్కరించారు.

తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి తన స్ఫూర్తి పురస్కారాన్ని 2026కు గాను యువ అష్టావధాని అవుసుల భానుప్రకాశ్‌కు అందజేశారు. ముఖ్య అతిథిగా దేవనాథ రామానుజ జీయర్ స్వామి విచ్చేసి పెద్దలను స్మరించుకోవడం మన కర్తవ్యమని అన్నారు.

ఎస్.వి.ఎస్. ట్రస్టు చైర్మన్ కండ్లకుంట యాదగిరాచార్యులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, చిలకమర్తి లక్ష్మీనాథాచార్య స్వామి, మరుమాముల దత్తాత్రేయ శర్మ, సాధన నరసింహాచార్య, శంభునికుమార్ పాల్గొన్నారు.

# సినీ వినీలాకాశంలో ధృవ తార సత్యజిత్ రాయ్



సత్యజిత్ రాయ్... సినిమాల గురించి ఏ కొంచెం అవగాహన ఉన్నా, ఈ పేరు సుపరిచితమే.

ప్రపంచం లోని సినీ దర్శకులలో అగ్రశ్రేణికి చెందిన ప్రతిభాశాలి సత్యజిత్ రాయ్. దర్శకత్వం మటుకే కాక, కథారచన, స్క్రీన్ ప్లే, ఎడిటింగ్, సినిమాటోగ్రఫీ, సంగీత దర్శకత్వం, కళా దర్శకత్వం ఇలా సినిమాలకు సంబంధించిన శాఖలలోనే కాకుండా చిత్రకళ లోనూ, సాహిత్యం లోనూ సాటి లేని మేటిగా తనదైన ప్రత్యేకత చాటుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి.

సత్యజిత్ రాయ్ (మే 2 1921?ఏప్రిల్ 23 1992) భారత దేశంలోని బెంగాల్ రాష్ట్రానికి చెందిన సినీ దర్శకుడు, రచయిత. అయన ప్రపంచ సినిమాలో 20వ శతాబ్దపు ఉత్తమ దర్శకుల్లో ఒకడుగా పేరు గడించారు. కలకత్తాలో బెంగాలీ కళాకారుల కుటుంబములో జన్మించి ప్రెసిడెన్సీ కాలేజ్‌లో ఎకనామిక్స్ చదువుకున్న సత్యజిత్ 1940-41లో తమ కుటుంబానికి మిత్రుడైన రవీంద్ర నాథ ఠాకూర్ బతికుండగానే శాంతినికేతన్ వెళ్ళి చిత్రకళ అభ్యసించారు. సినిమాలూ, గ్రామఫోన్ రికార్డ్ల మోజుతో 1942లో కలకత్తాకు తిరిగి వచ్చారు. 1943 నుంచి సుమారు పన్నెండేళ్ళపాటు ఒక బ్రిటిష్ అడ్వర్టైజింగ్ కంపెనీలో పని చేశాక సినీ రంగంలో కాలు మోపారు. 1955లో పథేర్ పాంచాలీ సినిమాకు దర్శకత్వం వహించిన తరవాత దర్శకుడుగా దేశవిదేశాల్లో పేరు సంపాదించు కున్నారు. అంతకు ముందే కలకత్తా ఫిల్మ్ సొసైటీని స్థాపించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. 1949లో కలకత్తాకు వచ్చిన ప్రసిద్ధ ఫ్రెంచ్ దర్శకుడు ఝూం రెన్వార్ వెంట తిరిగి సమకాలీన సినిమా గురించి అవగాహన చేసుకున్నారు.

సంవత్సరానికి ఒక సినిమా చొప్పున అతను దర్శకత్వం వహించిన సినిమాలన్నీ ప్రపంచ ప్రసిద్ధిని పొందాయి. కొన్ని బెంగాలీ సాహిత్యం నుంచి తీసుకున్న కథలైతే కొన్ని స్వయంగా రాసుకున్నవి. సీరియస్ కళాఖండాలే కాక పిల్లల కోసం సాహసాలూ, హాస్యంతో కూడిన సినిమాలూ తీశారు. సున్నితమైన హాస్యం, వ్యంగ్యం, వాస్తవిక జీవిత చిత్రణ, అపూర్వం అనిపించే సినీ పరిభాషా, కళా నైపుణ్యం అడుగడుగునా ఆయన సినిమాల్లో కనిపిస్తాయి. ప్రపంచంలోని ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లన్నీ ప్రత్యేకంగా అధ్యయనం చేసే దర్శకుల్లో రాయ్ ఒకరు. రవీంద్రుడి 'చారులతా' మొదలుకొని పిల్లల సినిమా 'గోపీ గాయేన్' వంటి జానపద చిత్రాలూ, హిందీలో ప్రేంచంద్ కథ ఆధారంగా 'శత్‌రంజ్ కే ఖిలాడీ', రవీంద్రనాథ ఠాకూర్ మీద అద్భుతమైన డాక్యుమెంటరీ ఒకటీ ఇలా ప్రతీ ఒక్కటీ కళాఖండం అనిపించేట్టుగా నిర్మించారు. ఆయనకు దర్శకత్వమే కాక, సినిమా తీయడంలోని ఇతర విభాగాల పట్ల కూడా మంచి పట్టు ఉండేది. తమ సినిమాలో చాలా వాటికి స్క్రీన్ ప్లే, కేస్టింగ్, సంగీతము, సినిమాటోగ్రఫీ, కళా దర్శకత్వము, కూర్పు, పబ్లిసిటీ డిజైన్ చేసుకోవడము - వంటివి కూడా ఆయనే చూసుకునేవారు.

రాయ్ సినిమాలు, లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు కలిపి మొత్తము ముప్పై ఏడు చిత్రాలకు దర్శకత్వము వహించాడు. ఆయన మొదటి సినిమా పథేర్ పాంచాలీ, కేన్స్ చలన చిత్రోత్సవములో 11 అంతర్జాతీయ బహుమతులు గెలుచుకుంది.

కంప్యూటర్ ఫాంట్‌లు వ్యాప్తిలోకి రాకముందే రాయ్ బెంగాలీ అక్షరమాలలో కొత్త శైలులని ప్రవేశపెట్టారు. బెంగాలీలో అనేక కథలూ, వ్యాసాలూ, నవలలూ కూడా రాశారు. సైన్స్ ఫిక్షన్, డిటెక్టివ్ సాహిత్యం మొదలైన ప్రత్యేక విషయాల గురించి కథలు రాసి, ఫేలూ దా మొదలైన పాత్రలతో జైసల్మేర్ కోట నేపథ్యంతో 'షోనార్ కెల్లా' వగైరా సినిమాలు కూడా తీశారు.

బెంగాలీ సంస్కారాన్నీ, భారతీయతనూ ఒంటపట్టించుకుని ప్రపంచ స్థాయికి ఎదిగిన సత్యజిత్ రాయ్ ఏ ప్రక్రియను చేపట్టినా ప్రతిభావంతంగా నిర్వహించ గలిగారు. తన చిన్నతనంలోనే ఆర్థర్ కోనన్ డాయిల్ డిటెక్టివ్ కథలనూ, ఎచ్.జి.వెల్స్ తదితరుల సైన్స్ ఫిక్షన్ సాహిత్యాన్నీ అభిమానించేవారు.

సత్యజిత్ రాయ్ పిల్లల కోసం "ఫెలూదా" అన్న డిటెక్టివ్ ని సృష్టించారు. 1965 మొదలుకుని 1994 దాకా 35 ఫెలూదా నవలలు రాసారు. ఇందులో - ఫెలూదా, అతని కజిన్ తపేష్, జటాయు అని పిలువబడు లాల్ మోహన్ గంగూలీ ప్రధాన పాత్రలు. వీరు ముగ్గురు కలిసి పరిష్కరించే సమస్యల సంకలనమే ఫెలూదా కథలు. ఇది కాక సత్యజిత్ రాయ్ ప్రొఫెసర్ శొంకు అన్న మరో పాత్రని కూడా సృష్టించి నవలలు రాసారు. బెంగాలీ పిల్లల సాహిత్యంలో ఈ రెండు పాత్రలకి ఓ విశిష్ట స్థానం ఉంది.

సినిమాలు తీయడమే కాక రాయ్ ఎన్నో పుస్తకాలు, వ్యాసాలు కూడా రాసాడు. అలాగే, ఆయన ప్రచురణ కర్త కూడా. బెంగాలీ పిల్లల పత్రిక "సందేశ్"ను చాలా ఏళ్ళు నిర్వహించాడు. అనేక అవార్డులు పుచ్చుకున్న రాయ్ 1992 లో ఆస్కార్ కూడా అందుకున్నారు.

40 ఏళ్ళు సినీరంగంలో ఓ వెలుగు వెలిగి, మరణించేందుకు 23 రోజుల ముందు ఆ పురస్కారాన్ని స్వీకరించి, ఆస్కార్ పురస్కాన్ని అందుకున్న తొలి భారతీయునిగా, ఆపైన భారతరత్న పురస్కారం పొందిన తొలి చలనచిత్ర రంగ ప్రముఖునిగా నిలిచారు. సత్యజిత్ రాయ్ మరణానంతరం భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆయన పై ఓ స్టాంపును విడుదల చేసింది.

ఏప్రిల్ 23... సత్యజిత్ రాయ్ వర్ధంతి



-రామ కిష్టయ్య
సంగన భట్ల,
9440595494

# తాండూరులో కదిలిన మొదటి బస్సు..!

హైదరాబాద్, ఏప్రిల్ 22: వికారాబాద్ జిల్లా తాండూరు ఆర్టీసీ డిపోలో మొదటి బస్సు రోడ్డు ఎక్కింది. పోలీసుల రక్షణ మధ్య ఆర్టీసీ అధికారులు బస్సును కదిలించారు. డిమాండ్లు నెరవేర్చాలని బుధవారం నుంచి ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు సమ్మెకు దిగడంతో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమైన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఆదేశాల మేరకు తాండూరు ఆర్టీసీ డిపోలో బస్సు రవాణా సర్వీసును ప్రారంభించారు.

పోలీసుల బందోబస్తు మధ్య తాండూరు డిపో నుంచి మహబూబ్ నగర్ మార్గంలో బస్సును కదిలించారు. తాండూరు డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు అధికారుల రక్షణలో బస్సును తరలించే చర్యలు చేపట్టారు. ఆర్టీసీ బస్సు ముందు వెళ్లగా బస్సుతో పాటు రక్షణగా పోలీసు లు తరలి వెళ్లారు. దీంతో తాండూరు ఆర్టీసీ డిపోలో బస్సు రోడ్డు ఎక్కింది.

# బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం

**-మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి**

హైదరాబాద్, ఏప్రిల్ 22: చలివేంద్రాలు ఏర్పాటు చేసి వేసవి దాహార్తిని తీర్చటం అభినందనీయమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకటరెడ్డి అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్ బాబు తల్లిదండ్రులు కీర్తిశేషులు వల్లంశెట్ల జానకి రామయ్య, రంగమ్మల జ్ఞాపకార్థం నేరేడుచర్ల జాన్ పహాడ్ రోడ్డు పాత ఎన్ఎస్పి క్యాంపు స్థలంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించి మాట్లాడారు.

నేరేడుచర్ల మున్సిపాలిటీకి వివిధ కార్యకలాపాల నిమిత్తం వచ్చి వెళ్లే బాటసారుల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛమైన, చల్లటి మంచినీటిని అందజేస్తున్న రమేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి పలువురు కౌన్సిలర్లు, వ్యాపార వేత్తలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# మనుషుల్ని కలిపి ఉంచేది కవిత్వమే....

**చెట్టు కూలుతున్న చప్పుడు మనిషి కూలుతున్న చప్పుడును వినిపిస్తున్నది కొండి మల్లారెడ్డి కవిత్వం ఎంతో ఆలోచనీయం**

**- ప్రముఖ కవి యాకూబ్**



సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో తెరవే ఆధ్వర్యంలో నిర్వహించిన కొండి మల్లారెడ్డి కవిత్వం చెట్టు కూలుతున్న చప్పుడు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవి యాకూబ్ . చిత్రంలో ప్రముఖ కవి గాయకులు గఫూర్ శిక్షక్ పర్కపల్లి యాదగిరి మహమూద్ పాషా, ఉప్పల పద్మ, తౌడబోయిన తిరుపతి, అశోక్ రాజు తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 22: మనుసుల్ని శుభ్రం చేసి, మనుషుల్ని కలిపిఉంచేది కవిత్వమేనని ప్రముఖకవి, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు, కవిసంగమం, వ్యవస్థాపకులు కవియాకూబ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లోజరిగిన, ప్రముఖ కవి కొండి మల్లారెడ్డి కవిత్వ సంపుటి, **"చెట్టుకూలుతున్న చప్పుడు"** పుస్తకావిష్కరణసభకు ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.

తెరవే సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మహమూద్ పాషా అధ్యక్షతనజరిగిన ఈసమావేశంలో ప్రముఖజర్నలిస్టులు కొమురవెల్లి అంజయ్య, ముత్యాల దినకర్, తెరవే ప్రతినిధులు,ప్రముఖ కవి గఫూర్ శిక్షక్, ఉప్పలపద్మ, రాగిచెట్టుమహేష్, తౌడబోయిన తిరుపతి, అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కవి యాకూబ్ మాట్లాడుతూ కవి రాసిన నాలుగువాక్యాలైన ఒక్క వ్యక్తిని కదిలించగలిగితే, కవిత్వ ప్రయోజనం, నెరవేరినట్టేనని తద్వార సామాజికమార్పుకు దారులుపడతాయన్నారు. వర్తమానసమాజంలో మనుషుల మధ్యసంబంధాలు కనుమరుగై నిలువునాకూలిపోతున్నాయని తమచుట్టుపక్కల ఏజరుగుతున్నా పట్టిచ్చుకునే స్థితిలోలేరని చివరకు తల్లిదండ్రులను వృద్ధాశ్రమలాలోకి పంపి చేతులుదులిపేసుకుని అమానవీయంగా వ్యవహరించడం కళ్ళముందే చూస్తున్నామని. ఇలాగేకొనసాగితే సమాజంలోపెను సంక్షోభం తలెత్తే అవకాశముందని కావున కవులు, రచయితలు, చెప్పాల్సిన విషయాన్ని చెప్పాల్సిచోట నిక్కచ్చిగా చెప్పాల్సిందేనని అన్నారు.

కవిమౌనం అత్యంత ప్రమాదకరమని మృగ్యమైపోతున్న మానవీయంవిలువల్ని పెంపొందించడానికి వర్తమాన సంక్షోభాలను చక్కదిద్దడానికి కవులు నడుంకట్టాలని పిలుపునిచ్చారు.

మనుషుల్ని కలిపివుంచే కవిత్వమే పాఠకులను ఆలోచింపచేస్తుందని ఏకవిత్వపంక్తులైతే పాఠకుల్ని హత్తుకుంటాయో, ఆకవిత్వమే నిలబడుతుందని, మల్లారెడ్డి కవిత్వంలో ఆలక్షణాలు,పుష్కలంగా ఉన్నాయని, మానవజీవితాలలోతుపాతులను తడివించనాడటంవల్లే, తనకలంలోంచి ఇంతపదునైన కవిత్వం వెలువడుతుందని తెలియ జేశారు. సభలో పాల్గొన్న తెరవేకామారెడ్డి జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ నిబద్ధతగల కవిగా కొండి మల్లారెడ్డి రచించిన కవిత్వం సగటు మనిషికి బాసటగా నిలుస్తున్నదని కవిత్వమైన కథలైన రాయడంలో సామాన్యుడి ఆర్తనాధాన్ని తన రచనల్లో కొండి మల్లారెడ్డి రాస్తున్నారని అన్నారు

ఈకార్యక్రమంలో పర్కపెల్లి యాదగిరి,చెట్టు కూలుతున్న చప్పుడు పుస్తకాన్ని పుస్తకసమీక్ష చేశారు. అశోకరాజు,మహేష్, బచ్చలిసత్తయ్య, రాళ్ళబండ పద్మయ్య,స్రవంతి మహిపాల్, మహేందర్,ఉమాశంకర్, పిడిశెట్టి రాజు, ఎడ్లలక్ష్మి, బాలసరస్వతి, స్వాతి, లక్ష్మారెడ్డి, హన్మంతరెడ్డి, మధుసూదన్, శివుడు,సభ లో మాట్లాడారు ప్రవీణ్, బాలకిషన్, మహేష్, స్వామి, సత్యనారాయణరెడ్డి, సాజిద్, రాజయ్య, జనార్ధన్రెడ్డి, సర్దార్ హుస్సేన్, గాలిరెడ్డి, అయిలయ్య, కన్నయ్య, మహేంద్రం,కవులు, రచయితలు, పాల్గొన్నారు.

# లుక్ కల్చర్ వద్దు - బుక్ కల్చర్ ముద్దు !

నేటి డిజిటల్ యుగంలో "లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రీడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి జ్ఞాన వెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత, తపన కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. స్మార్ట్ ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకోవాలి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు అని నమ్మాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పనిసరిగా సమయం ఇవ్వాలి. వారు ఇతర ఆసక్తిగల అంశాలకు సంబంధించిన పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలి.

**ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం-2026:**

పుస్తకాల ప్రాధాన్యం, వాటి అపార శక్తి సామర్థ్యాలను ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏట 23 ఏప్రిల్ రోజున "ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం (వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ డే)" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 2026 వరల్డ్ బుక్ అండ్ కాపీరైట్ దినోత్సవ ఇతివృత్తంగా "ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో సాహిత్య పాత్ర" అని అంశంతో పాటు పుస్తక పఠనం, ముద్రణ, కాపీరైట్స్ పట్ల ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవ వేదికగా విద్య, సాహిత్యం, అవగాహన, సమగ్రాభివృద్ధి సాధనలో పుస్తకాల పాత్ర వెలకట్టలేనిది ప్రచారం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతున్నది. చదువును నమ్మినవాడు ఎన్నటికీ చెడిపోడని, మనం నేర్చుకున్న ప్రతి విషయం మనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యావేత్తలు మాత్రమే సమాజంలో గుర్తింపు, గౌరవాలను పొందుతారని తెలుసుకోవాలి. "పుస్తకం ఓ నిశ్శబ్ద విజ్ఞాన విస్ఫోటనం" అని గుర్తించిన వారు జీవితంలో ఎత్తుపల్లాలను సునాయాసంగా అధిగమిస్తారు.

**ప్రముఖుల జీవిత చరిత్రలు చక్కని మార్గాన్ని చూపుతాయి:**

"స్వానుభవంతో నేర్చుకున్న వారు అవివేకులు, ఇతరుల తప్పుడు అనుభవాలతో నేర్చుకున్న వారు వివేకవంతులు" అనే నినాదం విన్నాం. "నేను పుస్తకాలు కొన్న తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే సూత్రం పాటిస్తూ పుస్తకాలు కొనడానికి, వ్యక్తిగత లైబ్రరీ నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది, మెదడు చురుకుగా పనిచేస్తుంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మేధావుల జీవిత చరిత్రలు మనకు చక్కని మార్గనిర్దేశనం చేస్తూ, ప్రేరణగా నిలుస్తాయి. పుస్తక పఠనంతో విజ్ఞాన సమపార్జన జరిగి సరైన ఉద్యోగం, సమాజంలో గుర్తింపు దొరుకుతాయి. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం పెరుగుతుంది. స్థిరత్వంతో పౌర సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను, జీవన సాఫల్య ఫలితాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోయిన యెడల మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒకటి లేదా రెండు గంటలైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏట వంద వరకు పుస్తకాలు చదువే విధంగా మన జీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి.

**పుస్తక పఠనం జీవనశైలిలో భాగం కావాలి:**

మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసేవారయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి సగటున 10 గంటలు చదివే అలవాటు ఉన్న వారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్ టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్తక పఠనానికి అధిక సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది.

**కౌమారదశలోనే పుస్తక పఠనం అలవాటు కావాలి:**

అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదా వృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి అలవాటు. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ ముక్క పెట్టి లేదా పేజీ మూల మలిచి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి.

చదవడానికి నియమ నిబంధనలు, సరైన సమయ సందర్భాలు అనేవి ఏవీ ఉండవు. పాఠకుడికి ఆసక్తి ఉంటే ఎడారిలో లేదా ఎండల్లో కూడా చదవవచ్చు. చదవడం వల్ల మనో విస్తృతి పెరుగుతుంది. సమాజం లోతులు అర్థం అవుతాయి. ఆత్మ విశ్వాసం అపారంగా పెరుగుతుంది. ప్రజాదరణ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు. చదివి అర్థం చేసుకున్న విషయాలను ఆచరణలో పెడితే మీ వ్యక్తిత్వం మరింత ఇనుమడిస్తుంది. పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం కూడా అని గుర్తుంచుకోవాలి. చదువును దుకాణంలో కొనడాని వీలు కాకపోవచ్చు, కాని పుస్తకాన్ని చదివి జ్ఞానాన్ని ఆర్జించవచ్చని మరిచి పోరాదు.

(23 ఏప్రిల్ "ప్రపంచ పుస్తకం, కాపీరైట్ దినోత్సవం" సందర్భంగా)



-మధుపాళీ
9949700037

# ఉద్యోగంలో వృత్తి నిబద్ధతకు ప్రతీకగా ప్రత్యేక పురస్కారాలు

**- లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**



హైదరాబాద్, ఏప్రిల్ 22: ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగిగా మనం ప్రదర్శించే వృత్తి నిబద్ధతకు సరైన గుర్తింపుగా పురస్కారాలు వరిస్తాయని విశ్రాంత ప్రిన్సిపాల్, సీనియర్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఇటీవల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా సమర్థవంతంగా విందులను నిర్వహించిన చందూరి రాజి రెడ్డిని ఘనంగా సన్మానించి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా విలక్షణమైన పాలన, ప్రత్యేక చొరవ తీసుకొని గుల్లకోట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను కార్పొరేట్ విద్యార్థులకు సమానంగా వసతులు, వనరులు కల్పించడంలో సిహెచ్ రాజుల రెడ్డి చూపిన కార్యదక్షత అతి గొప్పదని, ఇతర ప్రభుత్వ పాఠశాలలకు మార్గదర్శకంగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తంచేశారు. రాజి రెడ్డి ప్రదర్శించిన ప్రగతికి మెచ్చిన తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్య కమీషనర్ నవీన్ నికోలస్, ఐఏఎస్ తమ హైదరాబాద్ కార్యాలయంలో ప్రత్యేక ప్రశంసా పత్రంతో పాటు శాలువా కప్పి అభినందించారు. శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ డి తిరుపతి రెడ్డి నేతృత్వంలో లయన్ రాజు రెడ్డిని క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. లయన్ సిహెచ్ రాజి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను పౌర సమాజ చేయూతతో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. దాతలను గుర్తించి పిల్లలకు యూనిఫామ్స్, పాఠశాలలో ఇతర వనరులను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాజి రెడ్డి చొరవతో గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ బుర్ర మధుసూదన్ రెడ్డి, డి తిరుపతి రెడ్డిలతో పాటు కోశాధికారి లయన్ పి సురెందర్, అధ్యక్షుడిగా ఎంపికైన ఎం మహెందర్, ఎంపికైన కార్యదర్శి ఎన్ వేణుగోపాల్, ఇతర లయన్ సభ్యులు పాల్గొని రాజి రెడ్డిని అభినందించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**

# హిందూమత పునరుజ్జీవనానికి, అద్వైత వేదాంత సిద్ధాంత ప్రచారానికి కృషి చేసిన గొప్ప జ్ఞాని, తత్వవేత్త ఆదిశంకరాచార్యులు-విశ్రాంత జస్టిస్ నాగమారుతి శర్మ



సభలో ప్రసంగిస్తున్న విశ్రాంత జస్టిస్ నాగమారుతి శర్మ.

హైదరాబాద్, ఏప్రిల్ 22: హిందూమత పునరుజ్జీవనానికి, అద్వైత వేదాంత సిద్ధాంత ప్రచారానికి కృషి చేసిన గొప్ప జ్ఞాని, తత్వవేత్త ఆదిశంకరాచార్యులని విశ్రాంత జస్టిస్ నాగమారుతి శర్మ కొనియాడారు. చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఎందరో మహానుభావులు మధుర స్మృతులలో భాగంగా సోమవారం ఆది శంకరాచార్యులు జయంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆది శంకరాచార్యుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరువాణి చంద్రశేఖర్, శ్రీవాణి వీణాపాణి శాస్త్రి, తాళ్లపాణి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.